


# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

మంగళవారం 5 డిసెంబర్ 2023 : పేజీలు 11


## ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి

### - జిల్లా యస్పీ కృష్ణారావు

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం యుద్ధప్రాతిపదికన పరిష్కారం చూపాలని, ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ఫిర్యాదులు పునరావృతం కాకూడదని జిల్లా ఎస్పీ కృష్ణారావు జిల్లా పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 40 మంది ఫిర్యాదు దారులు తమ అభ్యర్థనలను వ్రాత పూర్వకంగా విన్నవించుకున్నారు. ఇందులో ఈ కార్యక్రమంలో కుటుంబం కలహాలు కారణాలతో ఫిర్యాదులు అందాయి. అనంతరం జిల్లా ఎస్పీ ఫిర్యాదు దారులతో ముఖాముఖి ద్వారా సమస్యలను అడిగితెలుసుకుని, వారి సమస్యల ను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసాఇచ్చారు. వచ్చిన పిర్యాదులపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసిందిగా, ఫిర్యాది దారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం అందించా లని, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రదాన కార్యాలయా నికి అందించవలసిందిగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ కృష్ణారావు తెలిపారు.

**విధుల్లో పోలీసు కుటుంబానికి ఆర్థిక సాయం**

అన్నమయ్య జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల మరణించిన రవి కుటుంబానికి జిల్లా అదనపు ఎస్పీ రాజ్ కమల్ పోలీసు వితరణ నిధి నుండి 1.75 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మృతుని భార్య క్రాంతి కుమారికి అందచేశారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా అందచేశా మని, అంకితభావంతో విధులునిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు.

## పకడ్బందీగా తుఫాను సహాయక చర్యలు

**-సీఎం ఆదేశాల మేరకు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి**

**- కలెక్టర్ గిరీష పి.ఎస్**

**-మిచౌంగ్ తుఫాను ప్రభావంతో ఎక్కడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగం బాధ్యత తీసుకోవాలి**

**-కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశం**

**అన్నయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** మిచౌంగ్ తుఫాన్ ను ఎదుర్కొనేందుకు జిల్లాలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలని. సీఎం ఆదేశాల మేరకు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణితో ఏర్పడిన "మిచౌంగ్" తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా కురువనున్న వర్షాలపై సోమవారం అన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్పి లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన సహాయక చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, ఎస్పి కృష్ణారావు, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ. రాబోయే రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలియజేసింది. జిల్లా అది కార యంత్రాంగం యావత్తు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి. ఎక్కడా ప్రాణనష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని రకాలుగా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కంట్రోల్

మిగతా 2లో






## రాష్ట్ర విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు

### -ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యా విధానంలో వైసీపీ విప్లవాత్మక మార్పులు తెచ్చిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబరులో విలేఖరులతో మాట్లాడుతూ ఈ నాలుగున్నర సంవత్సరముల కాలంలోనే వైసీపీ విద్యా విధానంలో సమూల మార్పులు చేసిందని, గడచిన 50 సంవత్సరములు కాలానికి, ప్రస్తుత నాలుగన్నరేళ్ళ కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో, విద్యకు చేసిన పథకాల విషయంలో, మనబడి నాడు నేడు క్రింద చేసిన అభివృద్ధిలో వ్యత్యాసం తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. విద్యతోనే సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగుతాయని, బడుగు బలహీనవర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలలో తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించి ప్రయోజకులుగా చేశారని, దీనికి విద్యపట్ల తల్లిదండ్రు లకు అవగాహన, ప్రభుత్వం నుండి సహకారం అవసరమని, తమ ప్రభుత్వ హయాంలో రెండూ చేసి సఫలీకృతమయ్యామని వివరించారు. చంద్రబాబు పాలనలో విద్యా విధానాలలో మార్పుచేయలేదని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన జరగలేదని, పట్టణంలో కనీసం ఒక్కస్కూల్‌కు కూడా కనీసం బాత్రూమ్‌లు నిర్మించలేదు, కనీస నిధులు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. అక్షరాస్యతతో పేదలు వారి పిల్లలను కూలీలుగా మార్చిన పరిస్థితి గతంలో వుంటే, జగన్ విద్యా విధానంలో మార్పులు చేర్పులు చేశారని, నిరక్షరాస్యత మా ప్రభుత్వ హయాం లో తగ్గిందని, పాఠశాలలకు మౌలిక వసతులు, జగన్ అన్న గోరు ముద్ద, వైద్యం, డిజిటల్ ఎడ్యుకేషన్, టాబ్స్, ఆంగ్ల మాధ్యమం కల్పించి పిల్లలను

మిగతా 2లో



### భారీ వర్షాలకు ప్రజలు, అధికారులు

## అప్రమత్తంగా ఉండాలి

### - కలెక్టర్ వి. విజయ్ రామ రాజు

**కడప, మేజర్‌న్యూస్:** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సోమవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్,డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, హౌసింగ్ పిడి క్రిష్ణయ్య లతో కలిసి"ఓటర్ల సవరణ జాబి త, జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, ప్రయారిటీ బిల్డింగ్స్,నాడు-నేడు పనుల పురోగతి, విద్యాదీవెన, చేయుత,

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
మంగళవారం
5 డిసెంబర్ 2023

# గ్రామపంచాయతీలలో పన్నేతరముల లావాదేవీలు నగదురహితంగా జరగాలి

## -జిల్లా పంచాయతీ అధికారి



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీలలో పన్నుల మరియు పన్నేతరముల లావాదేవీలు నగదురహితంగా జరగాలని జిల్లాలోని గ్రామ పంచాయతీల పంచాయితీ కార్యదర్శులను విస్తరణ అధికారులను ఆదేశించినట్లుగా జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీయుత కమిషనర్ పంచాయతి రాజ్ మరియు గ్రామీణ అభివృది అధికారి, తాడేపల్లి గుంటూరు వారి సూచనల మేరకు, అన్నమయ్య జిల్లాలో గల 501 గ్రామ పంచాయతీల యందు పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు మరియు విస్తరణాధికారులకు తెలియజేయునదేమనగా, ఆగస్టు 15, 2023 సంవత్సరము నుండి రాష్ట్రము లో అన్నీ గ్రామ పంచాయతీల యందు నగదు రహిత లావాదేవీలు జరుపవలసినదిగా తెలియజేసియున్నారు. నగదు రహిత లావాదేవీలు జరుపుటకు అన్నమయ్య జిల్లా నందు గల అన్ని గ్రామ పంచాయతీలకు మిషన్లు కోడ్లు కేటాయించి యున్ననూ జిల్లా యందు నగదు రహిత లావాదేవీలు ఆశించిన స్థాయిలో పురోగతి కనబడలేదు. ఈ విషయములో అందరు పంచాయతీ కార్యదర్శులకు, విస్తరణాధికారులు మరియొక్క మారు తెలియజేయునదేమనగా పన్నులు మరియు పన్నేతరములు అన్నియూ నగదు రహిత లావాదేవీలు జరుపవలసినదిగా ఆదేశములు జారీ చేయడమైనది. ఇకమీదట నగదు లావాదేవీలు జరపినయెడల సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు గైకొనబడునని అందరికీ ఆదేశాలు జారీ చేయడమైనది.

# ఓటింగ్ యంత్రాల వినియోగంపై శిక్షణా తరగతులు



**పీలేరు మేజర్ న్యూస్:** వచ్చే ఏప్రిల్ నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నిమిత్తం పీలేరు నియోజకవర్గం పరిధిలోని అధికారులకు సోమవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో శిక్షణ తరగతులు జరిగాయి. నియోజకవర్గ ఎన్నికల అధికారి హంద్రీనీవా సృజల స్రవంతి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ గోపాలకృష్ణ తరగతులను నిర్వహించారు ఓటింగ్ యంత్రంలోని విడిభాగాలను విడదీసి ఏ ఏభాగం ఎలా పని చేస్తుందో తెలిపారు. ఒక్కో యంత్రానికి శక్తివంతమైన బ్యాటరీ ఉంటుందని వెయ్యి నుండి 2000 ఓట్ల నిక్షిప్తం చేసే శక్తి దానికి ఉంటుందని ఓటింగ్కి ముందు ఏజెంట్ల సమక్షంలో ఎలా ఓపెన్ చేయాలి ఓటింగ్ పూర్తయిన తర్వాత ఎలా ఆఫ్ చేయాలో అర్థం అయ్యేలా తెలిపారు. అభ్యర్థుల సంఖ్యను బట్టి యంత్రంపై గుర్తులు ఉంటాయని ఎట్టి పరిస్థితులలోనూ ఒక గుర్తుకు వేసిన ఓటు మరొక గుర్తుకు పోయే అవకాశం లేదని అభ్యర్థి గాని, ఈ ఓటర్లు కానీ సందేహించాల్సిన పనిలేదని ఆయన తెలిపారు. ఓటింగ్ యంత్రాలు బిహెచ్ఇఎల్ సంస్థ తయారుచేసి అన్ని రాష్ట్రాలకు సరఫరా చేస్తుందని భారత ఎన్నికల కమిషన్ ఆమోదంతో యంత్రాలు సరఫరా అవుతున్నాయని. పోలింగ్ అధికారులు ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ ముందు తరువాత సీల్ వేసి వారి సంతకాలు తీసుకోవాలని గోపాలకృష్ణ తెలిపారు. మండల గణాంకఅధికారి రామ్మోహన్ భాగాల పేర్లను ఏ భాగం దేనికి పనిచేస్తుందో వివరించారు ఈ కార్యక్రమంలో పీలేరు తహసిల్దార్ ధనుంజయలు ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డితో పాటు నియోజకవర్గంలోని అధికారులందరూ పాల్గొన్నారు.

# తుఫాన్‌తో కొండెక్కిన కూరకాయల ధరలు

**పీలేరు మేజర్ న్యూస్:** గత రెండు రోజులుగా కురుస్తున్న జడివాన కారణంగా పీలేరు మండలంలో కూరకాయ ధరలు కొండెక్కాయి. వర్షంతో రైతులు పంటను మార్కెట్ కు తరలించే పరిస్థితి లేని కారణంగా వ్యాపారస్తులు వారి వద్ద ఉన్న కూరకాయలును అధిక ధరలకు అమ్ముకుంటూ ఉండటంతో కూరగాయలు ధరలు కొండెక్కాయి. రెండు రోజులు మునుపు కిలో 40 రూపాయలు పలికిన ధర, ప్రస్తుతంమార్కెట్లో కూరకాయల ధరలు అమాంతంగా రెండు ఇంతల పెరిగాయి. దీనితో సామాన్యులు కూరగాయలు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా టమోటా రైతులు కష్టపడి మూడు నెలలు పండించిన పంటను పంట పొలాల్లోనే వదిలేసే పరిస్థితి ఏర్పడింది. పచ్చిక బీళ్ళలలో పశువులనుమేపుకునే పరిస్థితి లేకపోవడంతో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. గ్రామీణ ప్రాంతాలలో పశుగ్రాస కొరత ఏర్పడింది. గత రెండురోజులలో 45 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్టు రెవిన్యూ కార్యాలయంలో నమోదు అయ్యింది. తుఫానుతో కాలువలు వంకలు వాగులు జలమయమయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం పూర్తిగా జలమయమైంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇటు రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ వారు కంట్రోల్ రూమ్ ద్వారా గ్రామస్తులకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తుఫాను ప్రభావంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసు వారు హెచ్చరికలు జారీ చేశారు.



# రాష్ట్ర విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు

**(మొదటి పేజీ తరువాయి)**బడి పంపండి పనికి పంపవద్దు అని బడి బాట పట్టించి అమ్మ ఒడి ఇస్తున్నామని వివరించారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో 110 కోట్లు అమ్మ ఒడి ద్వారా ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు అందిందని, 86 స్కూల్స్ బాగు చేయటానికి 41 కోట్ల 23లక్షలు ఖర్చు చేశామని, 50 స్కూల్స్ నందు 90 శాతం పనులు పూర్తి, 36 స్కూల్స్ నందు 50 శాతం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. డిసెంబర్ 21న గత ప్రభుత్వ హయాంలో పట్టించుకోని స్థానిక గురవయ్య తోటలోని ఊటుకూరు వీరయ్య బాలుర పాఠశాలను సుందరీకరణ పూర్తి చేయనున్నామని స్పష్టం చేశారు. జగన్ పాలనలో స్కూల్స్ అభివృద్ధి చెందలేదని టిడిపి నాయకులు విద్యార్థులతో చెప్పిస్తే తాను ఎమ్మెల్యే గా పోటీ చేయనని తెలిపారు. కామనూరులో నూతన స్కూల్ నిర్మాణం చేపట్టామని, హైస్కూల్ స్థాయిలో అప్ గ్రేడ్ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో బాబు, ప్రొద్దుటూరులో వరద అభివృద్ధి నిరోధకుల ని విమర్శించారు. 2014 నుండి 19 వరకు టిడిపి హయాంలో పాఠశాలలు అభివృద్ధి చేసివుంటే చెప్పాలని టిడిపి నాయకులను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్ వరి కూటి ఓబుల్ రెడ్డి, గరిషపాటి లక్ష్మీదేవి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్షల భాస్కర్ రెడ్డి,రాయపు రెడ్డి, గోపవరం మాజీ సర్పంచ్ దేవి వరప్రసాద్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పకడ్బందీగా తుఫాను సహాయక చర్యలు



**(మొదటి పేజీ తరువాయి)**రూముల ఏర్పాటు, సహాయ శిబిరాల నిర్వహణ, వ్యవసాయ, ఉద్యాన పంటల ఉత్పత్తులను కాపాడడం, కోత కోసిన ధ్యానం కొనుగోలు చేయడం తదితరాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. యుద్ధ ప్రాతిపదికన సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేయాలి... లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారు లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఖరీఫ్ పంటలు కోతకు వచ్చి ఇంకా పొలాల్లో ఉంటే దాన్ని కాపాడే చర్యలు తీసుకోవా లి. అలాగే కోత కోసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కేంద్రాల ద్వారా కోనుగోలు చేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి సూచించారు. రైతుకు ఎలాంటి నష్టం జరగకుండా తోడుగా ఉండేలా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ అందుబాటులో సిద్ధంగా ఉన్నాయి. వాటి సేవలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వాలంటీర్ల వ్యవస్థను సమర్ధవం తంగా వినియోగించుకోవాలి. సహాయ శిబిరాల్లో అన్ని ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి. శిబిరాలకు వచ్చినవారు ఎలాంటి ఇబ్బందులకు గురికారాదు. కనీస మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలి. సహాయ క్యాంపు శిబిరాలకు వచ్చిన ప్రతి ఒక్కరూ తిరిగి వెళ్ళేటప్పుడు సంతోషంగా చిరునవ్వుతో వెళ్లేలా కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలి. మిచౌం గ్ తుఫాను సహాయ కార్యక్రమాలను పరిరక్షించేందుకు ప్రతి జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియామకం చేసినట్లు చెప్పారు. తుఫాను తగ్గిన తర్వాత ప్రభావిత ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటి స్తా. ఎక్కడ కూడా ఒక్క ఫిర్యాదు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్ష ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన అన్ని సహాయక చర్యలను వేగవంతం చేయాలి. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల



వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. సహాయక శిబిరాల్లో ఆహారం, తాగునీరు, మందుల సరఫరా, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పొలాలు, కళ్ళాల్లో ఉన్న ధాన్యం తడిసిపోకుండా చర్యలు తీసుకోవాలి. ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించాలి. అలాగే ఆరబోసిన ధాన్యాన్ని తడిసిపోకుండా వెంటనే మిల్లులు లేదా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసినందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. జల వనరుల శాఖ సదా అప్రమత్తంగా ఉండాలి. ప్రాజెక్టుల పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. భారీ వర్షాలు, ఈదురు గాలులతో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, లైన్లను పునరుద్ధించేందుకు విద్యుత్ శాఖ తగు చర్యలు తీసుకోవాలి. వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణలో ఆయా శాఖలు ముందస్తుగా చర్యలు తీసుకోవాలి. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులు వంకల దగ్గరికి ప్రజలు ఎవరు వెళ్లకుండా అధికారులు అవగాహన కల్పించాలని, ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అప్రమత్తంగా ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి)**అమ్మఒడి,నేతన్న నేస్తం,కాపు నేస్తం, వాహన మిత్ర" తదితర అంశాలపై సంబంధిత క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా కలెక్టర్ వి. విజయ్‌రామరాజు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. క్షేత్ర స్థాయి అధికారు లు తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఆయా మండల పరిధిలో ఎవైన సంఘటలు చోటు చేసుకొంటే వెంటనే జిల్లా కార్యాలయాని సమాచారం అందించాల న్నారు. ప్రజలకు ప్రాణ హాని, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నదులు, వంకలు పరివాహక, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. పశు సంపద, ధాన్యన్ని కాపాడుకొనేందుకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎక్కడ ఏమి జరుగకుండా జాగ్రత్త పడాలని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్మిస్తున్న సచివాలయ భవనాలు, తదితర బిల్డింగుల నిర్మాణాల విషయంలో కుడా అలసత్వం వశిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సచివాలయాల పరిధిలో చేపట్టిన నిర్మాణ పనులను ఎక్కడా కూడా పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.సచివాలయ భవన నిర్మాణాలతో పాటు.. ప్రాధాన్యత రంగాలకు సంబందించిన అన్ని రకాల భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని.. అధికారులను ఆదేశించారు.అలాగే నాడు నేడు పనుల్లో పురోగతి సాధించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రారంబించిన వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర లో బాగంగా 17 పథకాల అవగాహన పై అందుకు సంబంధిచిన సచివాలయం పరిధి లో ఏం.ఎస్.ఓ ఎంపీడీఓ,కమిషనర్ లు ప్రిపరేటరీ మీటింగ్ చేసుకోవాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ప్లానింగ్ చేసుకొని రిపోర్ట్ చేసి యాప్ లో పక్కాగా అప్లోడ్ చేయాలన్నారుఅనంతరం జగనన్న గృహాలను శరవేగంగా పూర్తిచేయాలని, ప్రజలకు నిర్దేశిత గడువు లోపు అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. ప్రతి ఒక్కరూ.. నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. గృహనిర్మాణ లక్ష్యాన్ని త్వరితగతిన నిర్ణిత గడువులోగా సాదించాలని అన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలన్నారు. ప్రధానంగా.. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని.. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. జగన్నన గృహానిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహనతో లక్ష్యాలను ఆధికమించాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోని పనిచేయాలని పేర్కొన్నారు. జగనన్న గృహ నిర్మాణాల పనులలో స్టేజ్ కవర్షన్ ల పై ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో అధికారులు రివ్యూ చేయాలన్నారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పి.డి. యాదుభూషన్ రెడ్డి, ఎస్ ఎస్ ఏ పీవో ప్రభాకర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి సరస్వతి, బిసి వెల్ఫేర్ అధికారి బ్రహ్మయ్య, డీసీవో సుభాషిణి ఆర్డబ్ల్యు ఎస్ ఈ వీరన్న సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

## అన్నదాతలకు ఘన సన్మానం



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీలో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద భక్తులకు భోజనాలు ఏర్పాటు చేసిన అన్నదాత అయిన మాజీ ఎంపీటీసీ పాలకొల్లు బాల వెంకట్ రెడ్డి వారి సతీమణి లక్ష్మీదేవికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ అనే నినాదంతో నాకు ఈఅవకాశం గ్రామస్తులు కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత అయిన భజన పుల్లయ్య మరియు వారిఅల్లుడు ప్రసాద్ రావు సారథ్యంలో కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి గ్రామానికి చెందిన శ్రీకోదండరామ స్వామి కోలాట బృందంచే వీనుల విందుగా చక్కని రామనామ సంకీర్తనలతో భగవన్నమస్మరణ చేసి అందరిని ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ పెద్దలు బిజీ వేముల రోసి రెడ్డి మాజీ డీలర్, శ్రీనివాసులు, వెంకటయ్య, తెల్లవాడు దూలవారిపల్లె గ్రామస్తులు మరియు కొండపేట గ్రామస్తులు కూడా పాల్గొని జయప్రదం చేశారు.

## మీచోంగ్ తుఫాన్‌తో జాగ్రత్తలు పాటించండి

### -ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు,



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మీచోంగ్ తుఫాన్ కారణంగా గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం వైసీపీ కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన తర్వాత శాంతినగర్ వద్ద ఉన్న గుంజనేరు నది ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా రైల్వే కోడూరు ప్రజలకు రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని, అవసరమైతే తప్ప ప్రజలెవరు బయటకు రావద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాసం ఏర్పాటు చేసి వారికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేశామని, వర్షం తగ్గిన వెంటనే పంట నష్టం పై అంచనా వేయమని అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేసామని,అత్యవసర సమయాల్లో అధికారులు వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు అందరూ అందుబాటులో ఉంటారని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దర్ రామ్మోహన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,సర్పంచ్ శివయ్య,ఉపసర్పంచ్ శివసాయి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, నాగేంద్ర రాజు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధనారీశ్వర స్వామి అలంకారంలో వీరభద్ర స్వామి



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, రాయచోటిలో దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా శ్రీ అఘోరలింగేశ్వర స్వామి వారు శ్రీఅర్ధనారీశ్వర స్వామి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులకు అర్చనలు చేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో రమణా రెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## సుగవాసి ప్రసాద్ బాబుకు సత్కరించిన గ్రామ సర్పంచులు

**రాయచోటి, మేజర్ న్యూస్:** రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ,రాయలసీమ జోన్ కోఆర్డినేటర్ కొత్తపు మునిరెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పార్థసారథిరెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి పల్లపు వాసు ,ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ ,జిల్లా ఉపాధ్యక్షుడు నాగార్జున అచారి లు సోమవారం గాలివీడు రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు పాల్గొన్నారు.



## విధులు, నిధులు లేని ఉత్సవ విగ్రహాల్లా గ్రామ సర్పంచ్‌లు



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా:పీలేరు గత మూడు సంవత్సరాలుగా గ్రామాల్లో రోడ్లు, త్రాగునీరు, వీధి దీపాలు ప్రజలకు కనీస సౌకర్యాలు అందించలేక విధులు నిధులులేని ఉత్సవ విగ్రహాల్లా సర్పంచ్ లు మిగిలారని రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు సింగం శెట్టి సుబ్బరామయ్య ఆవేదన వ్యక్తంచేశారు.పీలేరు పట్టణం లోని కడప రోడ్డులో ఉండు కమ్యూనిటీ హాల్లో నియోజకవర్గ సర్పంచ్ల తో ఆయన సమావేశ మయ్యారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రాజ్యాంగ బద్దంగా గ్రామీణ ప్రాంతాల్లో తమకు ఓట్లువేసి గెలిపించిన ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించలేక పోతున్నామని, 14,15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులు సర్పంచ్ లకు చేరకుండా జగన్మోహన్ రెడ్డి పక్కదోవ పట్టించి ప్రజలకు మోసం చేశారని అన్నారు.గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు గృహసారదులను ప్రవేశపెట్టి, సర్పంచుల బాధ్యతలు, అధికారాలు, హక్కుల్ని నిర్వీర్యంచేస్తూ గ్రామీణ ప్రజలకు కనీససౌకర్యాలు అందించలేని అసమర్థత ముఖ్యమంత్రిగా మిగిలారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ ఛాంబర్ ఆధ్వర్యంలో రాయలసీమ జోన్ 4 సమావేశం కడపలో ఈనెల 15న జరగనుందని వారిడిమాండ్లతో కూడిన కరప త్రాన్ని విడుదల చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబు రానున్నారని,2024లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకిరాగానే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,మౌలిక సదుపాయాలు, సర్పంచుల బాధ్యత, విధివిధానాలు ప్రకటించ నున్నారని, నియోజక వర్గ స్థాయిలో సర్పంచ్ లు,ఎంపిటిసిలు, మాజీలు సర్పంచ్‌లు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిరెడ్డి, జనార్ధన్ గౌడ్, మాలతి, కాంతారావు,రెడ్డి రాము, లలిత, లక్ష్మీ ప్రసన్న, కమల్ నాధ్, చాను, షౌఖత్,భాస్కర, అప్పస్వామి,నియోజకవర్గ సర్పంచులు, మాజీ సర్పంచ్‌లు ఎంపిటిసిలు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

## ప్రజల ఆస్తులకు ప్రమాదకరమైన చట్టాన్ని రద్దు చేయాలి

### -పీసీసీ మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏకపక్షంగా అమలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ భూమి హక్కు 2022 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీఖాన్ సోమవారం జిల్లా కలెక్టర్కు నివేదించిన వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సదరు చట్టం ద్వారా ప్రజల ఆస్తులను సందేహాస్పదంగా తయారు చేసిందన్నారు. ప్రజల ఆస్తులకు అత్యంత ప్రమాదకరంగా సంభవించిన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ తేదీ నాటి నుండి రెండేళ్ల వరకు ఆస్తి కొనుగోలుదారుడికి యాజమాన్య హక్కులు లభించవన్నారు . అలాగే ఈ వ్యవధిలో ఫిర్యాదులు, అభ్యంతరాలు ఎవరైనా చేసిన పక్షంలో ప్రజలు తమ కొనుగోలు చేసిన ఆస్తితో పాటు, డబ్బు కూడా పూర్తిగా నష్టపోతారని విమర్శించారు. తద్వారా గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ఈ చట్టం ద్వారా భూమి కొనుగోలు చేసిన వ్యక్తికి భూమి పై కల్పించే యాజమాన్య హక్కు కూడా రెవెన్యూ అధికారులకు ఈ చట్టం కల్పిస్తోందన్నారు. తద్వారా రెవెన్యూ అధిక రాజ్యాంగబద్ధంగా సమర్థవంతంగా అమలవుతున్న న్యాయవ్యవస్థలో ఆస్తుల యాజమాన్య హక్కులను నిర్ణయిస్తూ తీర్పునిస్తున్న సివిల్ కోర్టుల విశేషాధికారాల లో కూడా ఈ చట్టం జోక్యం చేసుకొని , రాజ్యాంగ విరుద్ధ చట్టంగా మారిందన్నారు. ఇటు సివిల్ కోర్టులకు సంబంధించి కానీ, ప్రజల ఆస్తులకు గాని అత్యంత ప్రమాదకరంగా మారిన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు . ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన చట్టంగా రూపొందించిందని, ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం ద్వారా ఆక్రమణదారులు బెదిరింపు దారులకు ప్రజల ఆస్తులపై లిటిగేషన్ చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవా దులు శివ, సుబ్రహ్మణ్యం, కెనడి , శ్రీనివాసులు ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు శ్రవణ యంత్రాలు,వీల్ చైర్లు పంపిణీ

### - వెలుగు సంస్థ సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ, అమ్మచెరువు మిట్ట వద్ద గల వెలుగు సంస్థ నందు విశ్రాంత ఆర్ఐఒ సి.నరసింహా రెడ్డి జన్మ జన్మదిన వేడుకలు మరియు దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు.సోమవారం వెలుగు సంస్థ సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి రక్త సంబందీకులు మరింయు కడప,తిరుపతి ఇంటర్మీడియట్ బోర్డు రీజనల్ ఇన్స్ పెక్షన్ ఆఫీసరుగా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన సి.నరసింహా రెడ్డి కుటుంబ సమేతంగా వెలుగుకు విచ్చేసి జన్మదిన వేడుకలను దివ్యాంగులు మరియు వృద్ధుల మధ్య ఘనంగా జరువుకున్నారు.ఇందులో భాగంగా నరసింహారెడ్డి కేక్ కట్ చేసి పిల్లలు, వృద్ధులకు అంద జేయగా అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో నర సింహారెడ్డి చేతుల మీదుగా బధిరులైన నగేష్, చరణ్‌లకు హియరింగ్ హెడ్స్ (శ్రవణ యంత్రాలు),శారీరక వికలత్వం గల పి.సమీర్,బద్రీనాథ్ లకు వీల్ చైర్లను అందజేశారు.అనంతరం వెలుగు సెక్రటరీ యం.ఉదయ మోహన్ రెడ్డి నరసింహా రెడ్డి,ఉమాదేవిలను సత్కరించి,జ్ఞాపికలను అంద జేశారు.



## ఎడతెరిపిలేని వర్షం.. ప్రజలు తీవ్ర ఇక్కట్లు

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ములకలచెరువు, పెద్ద తిప్పసముద్రం, బి.కొత్తకోట, పెద్దమండెం, కురబలకోట మండల వ్యాప్తంగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తూనే ఉంది. రాత్రింబగళ్లు విడవకుండా వర్షం పడుతుండడంతో ప్రజా జీవనానికి అంతరాయం ఏర్పడింది. ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. పాఠశాల, కళాశాలకు ప్రభుత్వం బంద్ ప్రకటించింది,ప్రజలు రోడ్లపైకి రాకపోవడంతో రోడ్లు నిర్మాణస్యంగా మారాయి. నవంబర్ మాసంలో వానలు అంతంత మాత్రమే కురువగా ఈ నెలలో వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయి. ప్రస్తుతం పడుతున్న వర్షాలతో పంటల సాగుకు మంచి సానుకూలత కలుగనుంది.వర్షం దాటికి రైతులు పంట పొలాల్లోకి వెళ్ళనివ్వకుండా కురవడంతో రైతులకు వరి పంట పూర్తిగా నీట మునిగి, టమోటా కాయలు తోటలోనే వదిలిశారు, పంటలో తీవ్రంగా నష్టం వాటిలింది.

## 2024లో మళ్లీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డి

**- వైకాపా నాయకులు శంకర్ రెడ్డి, జయచంద్రారెడ్డి, మహబూబ్ బాషా, రాజగోపాల్ రెడ్డి**




**దువ్వూరు, మేజర్ న్యూస్ :**రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2024లో కూడా ముఖ్యమంత్రిగా తిరిగి ఎన్నుకోబోతున్నారని, ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోం దని సచివాలయ, గృహసారధుల మండల కన్వీ నర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రరెడ్డి లు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నీలాపురం సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులు, లబ్దిదారులు, ప్రజాప్రతిని ధులతో కలిసి సచివాలయ పరిధిలో ఆయాపథకాలతో లబ్ధిపొందిన వివరాలు, సంక్షేమాభివృద్ధికీ సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు.అనంతరం ప్రతి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వ పాలన, మేనిఫెస్టో అమలు, వివిధసంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, కానాల జయచంద్రరెడ్డి లు మాట్లాడుతూ ఎన్నడూ వినని, చూడని విప్లవాత్మక పాలనతో సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతిఇంటికి, ప్రతి పౌరుడికి, సంక్షేమ ఫలాలను అందజేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం వైకాపా ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపలేదని, ప్రస్తుతం సిఎం జగన్ రెడ్డి ప్రజాసంక్షేమాభివృద్దే లక్ష్యంగా పాలన అందిస్తున్నారని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వం ప్రజలకు మభ్యపెట్టి అనేక సంక్షేమ హామీలు చెప్పిందని, వాటి అమలుకు గాలికివదిలేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ ఫలాలు లబ్దిపొందారని, తిరిగి జగనన్నే ముఖ్య మంత్రికావాలని కోరుకుంటున్నారనితెలిపారు. సచివాలయ పరిధిలో అభివృద్ధి పథకాల ద్వారా అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకన్వీనర్ చిరాకి మహబూబ్ భాష, సర్పంచ్ లు పల్లె రామయ్య, మంచాల రాజగోపాల్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ 2 యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి,ఎంపీటీసీ నాయినేని రమేష్, సచివాలయ కన్వీనర్ ముదుమాల శివ శంకర్ రెడ్డి, గృహసారధులు సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## తోటి వారితో స్నేహపూర్వకంగా మెలగాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** వారితో స్నేహపూర్వకంగా మెలగాలని టూ టౌన్ సిఐ ఇబ్రహీం తెలిపారు. సోమవారం ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్స్ మరియు ట్రబుల్ మాంగర్స్‌ని స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరితో సత్ప్రవర్తనతో మెలగాలని, ఏదైనా గొడవలు సృష్టించి ప్రజాశాంతికి భంగం కలిగించే విషయాలలో పాల్గొంటే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## కమలాపురంలో అన్ని రైళ్లు ఆపాలి



**కమలాపురం మేజర్ న్యూస్:** కమలాపురం రైల్వే స్టేషన్లో అన్ని రైలు ఆపాలని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి జి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి, కోరారు. కరోనాకు ముందు ఈ స్టేషన్లో అన్ని రైళ్లు ఆగుతుందేవన్నారు. కరోనా సమయంలో రైళ్లు ఆపకుండ ఉత్తర్వులు వచ్చాయన్నారు. అయితే కరోనా ముగిసిపోయినా రైళ్లు ఆపడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాయలసీమ, హరిప్రియ, చెన్నై, ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ లను కమలాపురంలో ఆపాలని, కడప- నంద్యాల కాకుండా కర్నూల్ వరకు డెమో రైలు ను పొడిగించాలని కోరారు. రైల్వే ప్లాట్ఫాం పనులు త్వరగా పురిచేయాలనీ విన్నవించారు. అనంతరం స్థానిక స్టేషన్ మాస్టారుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో సికే.దీన్నే, వి.ఎన్. పల్లి, వల్లూరు, చెన్నూరు, కమలాపురం మండలాల అధ్యక్షులు వరప్రసాద్రెడ్డి, గావేశ్వరా యాదవ్, ఈశ్వరారెడ్డి, గాడి భాస్కర్, విజయభాస్కర్, బీజేవైఎం నాయకులు అభిషేక్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు..

## కన్నుల కనువిందుగా శివపార్వతుల కళ్యాణం

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల శ్రీమిట్టమనేశ్వర స్వామి దేవాలయంలో కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం ఆలయ ప్రధాన పురోహితులు మరియు ఆలయ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల కనువిందుగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకుంట సుదీ కర్ రెడ్డి పాలకమండలి సభ్యులు మాధవాచారి కాంబోజి మల్లికార్జున నంగి సోమేశ్వరమ్మ ఆలయ ఈవో రమణ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



### హిందువుల మనోభావాలపై అధికారుల అశ్రద్ధ

# దేవునితో చెలగాటం ఊరికి అరిష్టం అవుతుంది

**-ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలి**
**-ప్రజాధనం అంతా వైయస్సార్ విగ్రహాల ఏర్పాటుకే ఖర్చు చేస్తున్నారు**
**-ప్రభుత్వ యంత్రాంగ తీరుపై టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మండిపాటు**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలో హిందువుల మనోభావాలపై అశ్రద్ధ చూపిస్తూ సిరి బండి వ్యవహారంపై చర్యలు తీసుకోవడం దారుణమని దేవునితో చెలగాటం అన్ని రకాలుగా అరిష్టమని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పులివెందులలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తూ కేవలం వైయస్సార్ విగ్రహాల ఏర్పాటుకే అధిక మొత్తంలో ప్రజాధనం ఖర్చు చేస్తుందని టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల పనితీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సోమవారం నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలపై పత్రికా ముఖంగా అధికారుల తీరుపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. వాటిలో భాగంగా ప్రధానంగా సిరి బండి వ్యవహారంపై స్పందిస్తూ గతంలోనే అమ్మవారి శాల ప్రధాన రహదారి నుండి సిరి బండి అంకాలమ్మ దేవస్థానం వద్ద నుండి రాకపోకలు సాగించే విధంగా గతంలోని వాటికి అనుగుణంగానే రహదారులు నిర్మించడం జరిగిం దని, కానీ వాటికి వ్యతిరేకంగా పాత సంత మార్కెట్ నందు నూతన కాంప్లెక్స్ ఏర్పాటు లో భాగంగా సినిమాను బండి రాకపోకల విషయం లో అశ్రద్ధ చూపించి నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, వాటికి సంబంధించి ప్రజలు పలు అభ్యంతరాలను వ్యక్తం చేసినటువంటి నేపథ్యంలో సాక్షాత్తు జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించి యంత్రాలతో సిరిమాను బండిని లాగించాలన్న సలహాలు అందించడం కలెక్టర్ అవివేకమని కలెక్టర్ తీసుకుంటున్నటువంటి చర్యలను స్థానిక నాయకులు గానీ అధికారులు గానీ ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడం దారుణమని, వీటికి సంబంధించి గతంలోనే నాయకులు అధికారుల దృష్టికి తీసుకుపోగా స్పందన కరువైందన్నారు. అదేవిధంగా పులివెందుల పట్టణ పరిధిలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోడ్డు విస్తరణలు బాధితులకు పరిహారం చెల్లింపులు ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా చెల్లింపులు చేస్తున్నారని ఇలా ఇది మంచి పద్ధతి కాదని అదేవిధంగా ఉలిమెల్ల సుందరీకరణ లో భాగంగా ప్రభుత్వం చేపడుతున్నటువంటి చర్యలు సరికాదని గతంలో గరండాలవంక పరివాహక ప్రాంతానికి సంబంధించి ప్రభుత్వం వద్ద సరైన ప్రణాళికలు లేవని కేవలం ప్లానింగ్ కమిషనర్ విజయ్ కుమార్ ఆలోచనలో భాగంగానే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వీటికి సంబంధించి స్థానిక నేతలతోకానీ అధికారులతోకానీ ఎటువంటి చర్చలు జరపకపో వడం దారుణమ న్నారు. పులివెందుల పట్టణ పరిధిలో సుందరీకరణ పనుల్లో భాగంగా అధిక మొత్తంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు ఖర్చు చేయడం జరుగుతోందని, నేటికీ 5వ తేదీ వస్తున్నప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నప్పటికీ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల ఏర్పాటుకు రెండు మూడు చోట్ల పదేపదే మరమ్మత్తులు చేపడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం పట్ల ప్రజలు ఒకసారి ఆలోచించి అధికారులను ప్రశ్నించా లని గతంలో ఉత్తరప్రదేశ్లో మాయావతి ఇదే విధమైనటువంటి విధానాలు అనుసరించి పార్టీ సింబల్ అయినటువంటి విగ్రహాలను లక్నోలో ఏర్పాటు చేసి అబాసిపాలు అయ్యి నేడు ఆ పార్టీ కొనసాగించలేక పోతున్నదని, కావున ప్రజలకు ఎటువంటి అసౌకర్యా లు కలగకుండా పక్క ప్రణాళికలతో అభివృద్ధి పనులను చేపట్టాలని అవసరమైతే ప్రతిపక్షాలను కాకపోయినా మేధావులను ఉన్నతాధి కారుల సలహాలు తీసుకొని స్థానిక సమస్యల పట్ల అవగాహన కలిగి అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులకు ప్రజా ప్రతినిధులకు టిడిపి రామ్ గోపాల్ రెడ్డి హితువు పలికారు.

# వైయస్ఆర్ బీమా సద్వినియోగం చేసుకోండి



**కడప, మేజర్‌న్యూస్:** వై.యస్.ఆర్, భీమా పథకం నందు నమోదైన ప్రమాద బీమా పాలసీదారుల కుటుంబాలకు తక్షణ ఊరట వై.యస్.ఆర్, బీమా పథకం లో సచివాలయ వాలంటీర్లు / సంక్షేమ కార్యదర్శుల ద్వారా వై.యస్.ఆర్, బీమా సర్వే నందు ప్రతి రైస్ కార్డ్ ప్రకారం కుటుంబ పోషణలో పెద్దగా వున్న వారిని పాలసీదారునిగా నమోదు చేయించి సదరు పాలసీదారు (కుటుంభ పోషకుడు) దురదృష్టవశాత్తూ ఏదైనా ప్రమాదములో మరణించినచో వారి కుటుంబాలకు ఆపద సమయములో మానసికంగా మరియు ఆర్థికముగా భరోసా కల్పించేందుకు గాను క్లెయిమ్ అమౌంట్ ను త్వరగా మంజూరు చేయుటకు భీమా 2023-2024 సంవత్సరమునకు గాను రాష్ట్ర ప్రభుత్వం వారే సహజ మరణంతో పాటుగా ప్రమాద మరణములకు ఇన్సురెన్సు క్లెయిమ్ పరిష్కార మొత్తము అర్హత గల పాలసీదారుల నామినీలకు మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకోవడం జరిగినది. కడప జిల్లాలో 2023 2024 సంవత్సరము లో ప్రమధమరణం సంభవించి బీమా 2023-2024 సంవత్సరములో నమోదైన మరణాలకు అవసరమైన సంబందిత గ్రామ/వార్డు సచివాలయములు ఆద్వర్యంలోని బీమా కాల్ సెంటరు ద్వారా భీమా పత్రాలతో దరఖాస్తులను ప్రభుత్వానికి పంపిన అన్ని ప్రమాద భీమా పాలసిదారులందరికీ క్లెయిమ్ పరిస్కార మొత్తము గరిష్టంగా రెండు వారాలు లేదా 20 రోజుల లోపల జరుగుతున్నది. ప్రమాద భీమా క్లైములు పరిష్కారము చేయుటకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రమాద భీమా క్లైములు ప్రభుత్వానికి %శీఅశ్రీఱఅవ% ద్వారా 1. చనిపోయిన వ్యకి ఆధార్ కార్డు, 2. డెత్ సర్టిఫికేట్ 3. యస్.ఐ.ఆర్ కాపీ 4. శవ పంచనామ 5. పోస్టు మార్టం రిపోర్ట్ 6. ఆర్. యఫ్. యస్. యల్ రిపోర్ట్ 7. ఫైనల్ రిపోర్ట్ 8 . నామినీ ఆదార్ కార్డు 9 రైస్ కార్డు మరియు నామినీ బ్యాంక్ ఖాతా వివరాలు కలిగిన ధృవీకరణ పత్రాలతో కూడిన చేసిన దరఖాస్తులు అన్నిటికి 01-12-2023 నాటికి జిల్లాలోని 67 పాలసీదారుల నామినీలకు ఒక్కొక్కరికి పరిష్కార మొత్తం రు.5.00 లక్షలు మంజూరు చేయడం జరిగినదని ఆపద సమయములోఈ ప్రభుత్వం నుండి పొందిన ఆర్థిక సహాయం చనిపోయిన భీమా పాలసీదారుల కుటుంబాలకు ఆపన్నహస్తం అందించడంతో మరియు వారిలో మానసిక బలము చేకూరుతుందని తెలియచేయడమైనది. క్లెయిమ్ పరిస్కార మొత్తము గరిష్టంగా రెండు వారాలు లేదా 20 రోజుల లోపల చెల్లించడం జరుగుతున్నది.ప్రమాద మరణ క్లెయిమ్ పరిష్కార వై.యస్.ఆర్ జిల్లా లోని 31 మండలాలు మరియు 6 మునిసిపాలిటిలకు చెందిన బీమా క్లెయిమ్ పరిష్కార మొత్తం పొందిన 67 మంది జాబితాను ఇందువెంట జతపరచడమైనది.



# సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలి

## వైసిపి శ్రేణులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



**కమలాపురం మేజర్ న్యూస్ :** సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కమలాపురం లోని వైసిపి పార్టీ కార్యాలయంలో నియోజక వర్గం లోని మండల నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన మండల కేంద్రమైన చెన్నూరులో సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని బస్సు యాత్ర ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు, సమావేశం అనంతరం ఎమ్మెల్యే తనయుడు సికేదిన్నె జడ్పిటిసి





సభ్యుడు పోచంరెడ్డి నరేన్ రామంజల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు ఉత్తమరెడ్డి,నగరపంచాయతీవైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ యాడ్ డైరెక్టర్ మర్రి సుబ్బన్న,రాజుపాలెం సుబ్బారెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, ఇస్మాయిల్, రాజశేఖర్ రెడ్డి, ఎన్సీ పుల్లారెడ్డి, గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కూలడానికి సిద్ధంగా మరో భారీ వృక్షం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పాత చర్చికి దగ్గరలో బ్రాందీ షాపు దగ్గర దాదాపు ఒక సంవత్సరం రోజుల నుండి ఎండిపోయి పూర్తిగా పెద్ద భారీ వృక్షం ఉంటేపత్రికల్లో వార్తలు వస్తున్నప్పటికీ కూడా చిట్వేలి మండల అధికారులు స్పందన దం లేదు నిన్న కూలిన భారీ వృక్షం ఒక విధంగా ఇలాంటి నష్టం జరగకపోవడం సంతోషకరమైతే ఆ చెట్టుకు అది దగ్గరలో పూర్తిగా ఎండిపోయి విద్యుత్తు లైన్లో మధ్యలో భారీ వృక్షము కూల డానికి సిద్ధంగా ఉంది రోడ్ల భవనాల శాఖ వారు సమస్య ఎన్ని తూర్లు వారి దృష్టికి వచ్చిన దానిపైన ఎలాంటి చర్య తీసుకోకపోవడం వారి పైన మండల ప్రజలులు తీవ్రస్థాయిలో విమర్శలు గుర్తిస్తున్నారు జిల్లా ఉన్నతాధికారులు హెచ్చరిస్తూ ఉన్న మండల అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని చిట్వేలలో కొంతమంది మండల ఉన్నత అధికారులు మండలంలో అందుబాటులో లేరని విమర్శలు వస్తున్నాయి ఎండిపోయిన భారీ వృక్షం కూలితే తూర్పు వైపున విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండడం పడమటి వైపున హౌసెస్ ఉండడం ఉత్తరమున నివాసాల ఉన్న ఇల్లు ఉండడం ఎప్పుడు అక్కడ జనసంచారం ఉండడం ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు ఎటు కూలిన ప్రమాదం సంభవిస్తుందని తక్షణమే సంబంధితత డిపార్ట్మెంట్ వారు చర్య తీసుకోవాలని ప్రజలు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నారు

# ప్రతి కుటుంబానికి మేలు జరిగింది

## – డిజిటల్ బోర్డును ఆవిష్కరించిన జడ్పిటిసి



**రాజుపాళెం మేజర్ న్యూస్:** పార్టీలకు అతీతంగా జగనన్న ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు, రైతు భరోసా, పంటల బీమా ద్వారా మేలు జరిగిందని మండల వైసిపి అధ్యక్షులు గుద్దేటి రాజారాంరెడ్డి అన్నారు. సోమవారం వెల్లాల పుణ్యక్షేత్రంలోని గ్రామ సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల డిజిటల్ బోర్డును జెడ్పిటిసి సభ్యురాలు జిరెడ్డి అంజని కుమారి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన గ్రామసభలో రాజారాం రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి జగనన్న వచ్చాక ప్రతి కుటుంబంలో ఆనందం కనిపిస్తుంది అన్నారు. మళ్లీ ఇదే సంక్షేమం మంచి పాలన అందుకోవాలంటే జగనన్నతోనే సాధ్యమవుతుందని ప్రజల నుంచి స్పందన వస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డిని గత ఎన్నికల మెజార్టీ కంటే అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గోపాయ పల్లె గ్రామ సర్పంచ్ జి రెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రభుత్వ పథకాలలో ప్రజలను భాగస్వామ్యం చేయడం జరిగింది అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు తెలపాలన్నారు. ఇంకా ఎవరికైనా అర్హుత ఉండి సంక్షేమ పథకాలు రాకపోతే వారిని గుర్తించి ఆ పథకాలు అందేలా చూడాలని గ్రామ సచివాల సిబ్బందికి సూచించారు. ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వెల్లాల గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాలకు జగనన్న ప్రభుత్వం ద్వారా 18,97,08,701 కోట్ల రూపాయలు ప్రయోజనం చెకురుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఇఓ పిఆర్ డి షాకీర్ అలీ ఖాన్ సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి మండల వైసిపి నాయకుడు కానాల బలరామిరెడ్డి బీరం వెంకటరామిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆ గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

# నాగమల్ల విశ్వ ప్రసాద్‌కు సప్పా ఎక్స్ లెన్స్ అవార్డ్స్ - 2023.... జాతీయ పురష్కార గ్రహీత



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** నటరాజ నృత్య నికేతన్ రాజమహేంద్రవరంసప్పా ఎక్స్ లెన్స్ అవార్డ్స్ – 2023జాతీయ పురష్కార గ్రహీతలుగా చేనేత,సామాజిక అంశాలపైచేస్తున్న సేవలను గుర్తించిచేనేత , పద్మ కళాశౌరి బిరుదును రాజమహేంద్రవరం ,సంహిత కన్వెన్షన్ హాలు నందు ఆంధ్రప్రదేశ్ శాసనసభమాజీఉపసభాపతిమండలిబుద్ధప్రసాద్ ద్వారాప్రకటించి సత్కరించిన సందర్భంగా..బహుముఖప్రతిభావంతుడుస్వర,లయ , నృత్య శ్రేష్ఠుడు ఆలయ నృత్యానికిపునర్వైభవంతెచ్చినడాక్టర్‌సప్పాదుర్గాప్రసాద్‌కి,నటరాజనృత్య నికేతన్ బృందానికినాగమల్ల విశ్వప్రసాద్‌హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఈవీఎంలపై ప్రతి ఓటరు అవగాహన పొందండి



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ వెంకటరమణ

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపల్లి, గూడుపల్లి పోలింగ్ స్టేషన్లలో సోమవారం ఎంఈఓ వెంకటరమణ ఓటర్లు ఈవీఎంల ద్వారా ఓటు వేసే పద్ధతిని వివి ప్యాడ్ లో వేసిన ఓటు సరిచూసుకొని పద్ధతి పై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఈవీఎం ల ద్వారా ఓటు వినియోగించుకునే విధానంపై అవగాహన పెంచుకోవాలని ఎంఈఓ వెంకటరమణ పిలుపునిచ్చారు.అదేవిధంగా ఫారం–6 ద్వారా18 ఏళ్లునిండిన యువత ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, ఫారం–7 ద్వారా ఓటరు జాబితాలో తప్పొప్పులు సరి చూసుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వీఆర్వో, ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఊటుకూరు వీరయ్య స్కూల్‌లో పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని గురువయ్య తోటలో వున్న ఊటుకూరు బాయ్స్ హై స్కూల్ నందు జరుగుతున్న మనబడి నాడు నేడు కింద రెండు కోట్ల రూపాయలతో జరుగుతున్న పనులను సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పర్యవేక్షించారు. అనంతరం డిసెంబర్ 21న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అక్కడి అన్ని పనులను పూర్తి చేసి పిల్లలకు అందించాలని సంబందించిన అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవినాగరాజు,వైఎస్ఆర్సిపిరాష్ట్రఅదనపుకార్యదర్శిశ్రీ పోరెడ్డి నరసింహారెడ్డి,ఆర్పీసీఎమెంబర్‌కాకర్లనాగశేషారెడ్డి, 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ అగ్గారపు శ్రీనివాసులు, మున్సి పల్ కౌన్సిలర్లు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# వైయస్ మదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన తొండూరు నాయకులు

**తొండూరు మేజర్ న్యూస్ :** తొండూరు వైకాపా నాయకులు వైయస్ మదన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తొండూరు వైకాపా నాయకులు మదన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పులివెందుల్లోని మదన్ రెడ్డి కార్యాలయంలో మదన్ రెడ్డిని దృశ్యాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మరియు ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న మదన్ మోహన్ రెడ్డి భగవంతుని ఆశీర్వచనాలతో ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిసిల రక్షణ, భద్రత, అభివృద్ధి కోసం రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి

## – మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** బిసిల రక్షణ, భద్రత, అభివృద్ధి కోసం రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కడప పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన నివాసంలో జిల్లా బీసీ సెల్ విభాగం తరపున బీసీ ల బాంధవుడు మన చంద్రన్న పుస్తక ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ వైసిపి హయాంలో బీసీల జీవితాలను నిర్వీర్యం చేశారని, ఆ వాస్తవాలను తెల పడానికే పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నామని వివరించారు. 74 మంది బీసీ నేతల ను చంపిన జగన్ సర్కార్, 5 వేల మందిపై దాడులు, అక్రమ కేసులు బనాయిం చిందని గుర్తు చేశారు. ఆదరణ లాంటి 30కి పైగా సంక్షేమ పథకాలు వైసీపీ రద్దు చేసిం దన్నారు. ఎన్టీఆర్ బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించారని, బాబు 34 శాతానికి పెంచగా, జగన్ 24 శాతానికి పరిమితం చేశారని విమర్శించారు. టిడిపి హయాంలో బడ్జెట్ తక్కువ, వైసీపీ హాయాంలో బడ్జెట్ ఎక్కువ అయినా బీసీలకు న్యాయం జరగలేదని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి రావాలని బీసీ నాయకులు తిరిగి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా బీసీ ఉపాధ్యక్షుడు మేకల బాబు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రప్ప యాదవ్,రాష్ట్రబిసికార్యదర్శి సుంకర నాగేశ్వర రావు, టిడిపి బిసి నాయకులు సిద్దయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# అందరి సంకల్పం అభివృద్ధి చెందిన భారతదేశం



భారత్ సంకల్పకార్యక్రమంలో పోతుంగుంట రమేష్‌నాయుడు

### వికసిత భారత సంకల్పయాత్ర - పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** మాధవరం పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయంలో సోమవారం ప్రధానమంత్రి ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను వివరించడానికి వికసిత భారత్ సంకల్పయాత్ర రథంలో వీడియోను ప్రదర్శించడం జరిగింది అనంతరం గ్రామ సచివాల యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ గ్రామ సర్పంచి అవ్వరు జానకిరామయ్య ఉప సర్పంచ్ సుబ్బారెడ్డి ఎంపీటీసీ ఎల్లారెడ్డి పంచా యతీ పరిధిలోని వివిధ శాఖ అధికా రులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సంద ర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు సిద్దవటం మండల అధ్యక్షులు అమర్నాథ్ శర్మ మాట్లా డుతూ నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం దేశంలోని అట్టడుగు వర్గంలో ఉన్న పేదవారికి కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి అవి అందుతున్నాయా లేదా ప్రజలను జాగ్రత్తపరచడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది లబ్ధిదారుల నుండి ఎవరికైనా పథకాల అందకపోతే ఈ సందర్భంగా వారు అప్లై చేసుకోవచ్చని అలాగే నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక రకాల కార్యక్రమాల్లో కొన్ని ఉచిత బియ్యం పనికి ఆహార పథకం వీధిలైట్లు గ్రామీణ సడక్ యోజన ఫసల్ బీమా యోజన మహిళలకు పౌష్టిక ఆహారం అంగన్వాడీ పిల్లలకు పౌష్టికాహారం గ్రామీణ ప్రాంతంలో పేదలకు ఇల్లు ఐదు లక్షల విలువచేసే ఆరోగ్య భీమా రైతులకు కిసాన్ సన్మాన యోజన పథకం కింద సంవత్సరానికి 6000 ఇలా అనేక రకాల సంక్షేమ పథకాలు మొత్తం కేంద్ర ప్రభుత్వం 704 పథకాలు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు ఉన్నాయని ముఖ్యంగా యువతకు ముద్ర లోన్స్ గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగులకు పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీ రుణాలు ఇలా అనేక రకాల కార్యక్రమాలు ఉన్నాయని ఈ సంద ర్భంగా వారు తెలియజేశారుకార్యక్రమంలోఒంటిమిట్ట మండల అధ్యక్షులుబాలరాజుశివరాజుబిజెపినాయ కులుజీకే నాగరాజుశ్రీవిజయలక్ష్మిడాక్టర్ శ్రీవిద్య కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ మానస ఎస్బిఐ మేనేజర్ సచివాల యసిబ్బంది వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రబి పంట నమోదును - తప్పనిసరి చేయించాలి



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామంలో జరుగుతున్న రబి పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రమేష్ పరిశీలించారు. వ్యవసాయధికారి రమేష్ మాట్లాడుతూ రబీ 2023 కి సంబందించి పంట నమోదు ప్రారంభమైనదని, రబీ లో సాగు లో ఉన్న ప్రతి పంట ఈ క్రాప్ బుకింగ్ లో నమోదు కావాలని ఆర్.బి.కె సిబ్బందికి సూచించారు. మండల, డివిజన్, జిల్లా మరియు రాష్ట్ర అధికారులచే పంట నమోదు ప్రక్రియ తనిఖీ చేస్తారని, ఏవిధమైన వ్యత్యాసలు గమనించిన సంబంధిత సిబ్బంది పై తగిన చర్యలు తీసుకొంటారని ఆయన తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ డేటా ఆధారంగానే పంటల భీమా, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ పంట రుణాలు వంటివి రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయబడ తాయని ఏవో రమేష్ తెలిపారు. రోజు వారి ప్రణాళిక ప్రకారం పంట నమోదు చేయాలని, ఈ క్రాప్ బుకింగ్ యాప్ లో కొత్తగా సర్వే నెంబరు సరిహద్దు లు చేరుకున్న తర్వాత మాత్రమే కెమెరా ఓపెన్ అవుతుందని,జియో కోఆర్డినేట్స్ ఆధారంగా పంట నమోదు జరుగుతుందని తెలిపారు. పంట సాగు చేసిన రైతులందరు తప్పనిసరిగా 1బి, ఆధార్ కార్డు లతో మీ గ్రామ రైతు భరోసా కేంద్ర సిబ్బంది ని సంప్రదించి పంట నమోదు చేయించు కోవాలని కోరారు.రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే రెండు మూడు రోజులలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని పొలం లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని రైతులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది హరిసిల్ప మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయం పై హర్షం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** నాలుగు రాష్ట్రాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో మధ్యప్రదేశ్,రాజస్థాన్,చత్తీష్ ఘడ్ లలో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా పులివెందులలో స్థానిక బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి , స్వీట్లు పంపిణీ చేసి ఒకరి కొకరు తినిపిం చుకోవడం జరిగింది. వాటిలో భాగంగా బీజేపీ జిల్లా అధ్య క్షుడు వంగల శశిభూషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక ఉచిత పథకాలు ఇస్తా మని చెప్పిన వాటిని వదిలేసి బీజేపీకి అధికారం ఇవ్వడం సంతోషాకరమని తెలిపారు. తెలంగాణ లోబీజేపీకి 14 శాతం ఓట్లు వచ్చాయని చెప్పారు. బీజేపీ చేసిన అభివృద్ధి పనుల వల్లే ప్రజలు అధికారాన్ని ఇచ్చారని తెలిపారు. సమర్దవంతమైన ప్రధాని మోడీ దేశంలో 9 సంవ త్సారాలుగా ఉన్నారుకాబట్టే ఎటువంటి ఉగ్రదాడులు జరుగ కుండా ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. 2024 లో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ సాధించి మోడీ ప్రధాని అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వర రెడ్డి, భాను ప్రకాష్, పగడాల రాజశేఖర్,రాజశేఖర్,దస్తగిరి, లక్ష్మీనారాయణ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరి ప్రసాద్ బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఎన్ సునీల్ కుమార్,బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శిఎం ప్రసాద్ రెడ్డి, దొంతు సుమన్, మహేష్,చరణ్,జగన్, తదితరులు పాల్గొన్నారు

## దాతల సహకారం అభినందనీయం...



**కలసపాడు మేజర్‌న్యూస్ :** బడిని గుడిగా భావి ంచి, ఆ పాఠశాల అభివృద్ధికి దాతలు అందించిన సహకారం చాలా అభినందనీయమని రాష్ట్రో పాధ్యాయ సంఘం(ఎస్టీయు) జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలం లోని గంగాయపల్లె నందలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు గ్రామంలోని విద్యావంతులు,యువకులైన ముట్టె చెన్నయ్య ముట్టె చంద్రశేఖర్ సహకారంతో సుమారు రెండు లక్షల అభివృద్ధి పనులు చేపట్టిన సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.నాగరాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ,ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ, గంగాయపల్లె లాంటి ఒక చిన్న గ్రామంలోని బడిని బాగుచేయాలనే తలంపుతో ముందుకు వచ్చి, విలువైన ఆట వస్తువులు,నీటి సౌకర్యము, ప్రహరీ గోడ మరమ్మత్తులు,తరగతి గదుల మరమ్మత్తులు, మరుగు దొడ్ల మరమ్మత్తులతో పాటు, పాఠశాలకు గేటును ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా ఆకర్షణీయమైన రంగులు వేయిచడంతో పాటు,వాల్‌రైటింగ్స్‌లాంటి పలు రకాలైన అభివృద్ధి పనులు చేపట్టిన దాతల దాతృత్వం మరువలేనిద న్నారు.గ్రామపంచాయితీ సర్పంచ్ ఎ.వెంకటయ్య, స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ ఎ.బ్రహ్మా నందరెడ్డిలు మాట్లాడుతూ,పాఠశాల అభివృద్ధికి కారకులైన చెన్నయ్య,చంద్రశేఖర్‌లునేటియువ తరానికి ఆదర్శ ప్రాయులన్నారు. ఇలాంటి యువత దేశానికి ఎంతో అవసరమన్నారు. గ్రామం లోని ప్రజలం దరూ వారిపిల్లలనుప్రభుత్వబడికి పంపాల న్నారు. దాతలు చెన్నయ్య, చంద్రశేఖర్ లు మాట్లా డుతూ గ్రామం లోని బడి మాకు గుడితో సమాన మని, అలాంటి బడినిఅభివృద్ధిచేయటంలోఎల్లప్పుడూ ముందుంటా మని తెలిపారు. అంతే కాక గ్రామంలో ప్రజలకు అవసరమైన కార్యక్ర మాలు చేయడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. బాలి కోన్నతపాఠశాలప్రధానో పా ధ్యాయురాలు కవిత, సంఘనాయకులుసత్యనారాయణ,శివారెడ్డి, ప్రసా ద్,బాలజోజి,ఉపాధ్యా యులు పాండు, వీరారెడ్డి, రామక్రిష్ణారెడ్డి,భాస్కర్‌రెడ్డి, ప్రవీ ణ్,సంగీతరావు, వెంకటేశ్వరరెడ్డి,పేరెం ట్స్‌కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి పడిపూజ

### గ్రామోత్సవంలో పాల్గొన్న బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** కార్తీక మాసంలో భాగంగా మూడో సోమవారాన్ని పురస్కరించుకొని రాజంపేట మండలం భువనగిరిపల్లిలో గ్రామస్తులుఏర్పాటుచేసినశ్రీఅయ్యప్పస్వామిపడిపూజగ్రామోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు బత్యాల ని దుశ్యాలువా వేసి పూలమాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామస్తులు అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వాములు మరియు భక్తులతో కలిసి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోలాటం హరికృష్ణ, కొండా హరిశంకర్, కాసారపు నరేష్ బండ్ల నాగరాజా, కోలాటం నరసింహ, శంకర, కిట్టయ్య, మల్లిఖార్జున ఇంకా అయ్యప్ప స్వాములు మరియు పలువురు టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ మధు జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నాయకులు



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంతొండురు మండల వైసీపీ ఇంచార్జీ వైఎస్ మధు జన్మదిన వేడుకలు పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్ కోడి రమణ యర్రగుడిపల్లి వైసీపీ నాయకులు సూరి, మున్సిపల్ కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి, డేనియల్ బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా వైకాపా ప్రముఖులు మాట్లాడుతూ వైయస్ మధురెడ్డి ఇలాంటి జన్మ దిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు ఆయురా రోగ్యాలను ప్రసాదించి ఆశీర్వదించాలని తెలియజేస్తూ కేక్ తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హర్షవర్ధన్, ఖగేశ్వర్ బాబు,సుభాష్, కుల్లా యప్ప ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌జెడిని మర్యాదపూర్వకంగా కలిసిన టెంపుల్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** ఆర్‌జెడి ,మోడల్ స్కూల్ జెడి కృష్ణారెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా పులి వెందుల గ్రూప్ అఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుదీ కర్ రెడ్డి పుష్పగుచ్చం అందించి కలవడం జరిగింది. వాటిలో భాగంగామోడల్ స్కూల్ తెలుగు టీచర్ల అప్ గ్రేడ్ట్ పలు విషయమై చర్చించడం జరిగినది. ఈ విషయాలపైజెడికృష్ణారెడ్డిసాను కూలం గా స్పందించి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగినది.

# రైతును రాజుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశ



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** రైతును రాజుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం అని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అదేశాలతో కొనంపేట గ్రామంలో వై ఏ.పి.నీడ్స్ జగనన్న కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు, జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను సచివాలయ సిబ్బంది వివరించారు.కోనంపేట గ్రామానికి వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందిన రూ.12 కోట్ల నిధులకు సంబంధించి బోర్డును స్థానిక నాయకులతోకలిసిఆవిష్కరించారు.అనంతరం వైఎస్ఆర్సిపి జెండాను ఆవిష్కరించి ప్రభుత్వం అందించిన పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్‌కొండా ప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, జే.సి.ఎస్.మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు నాగముని రెడ్డి, వెంకట్రాం రెడ్డి,అలీ భాష, పురుషోత్తం, రాఘవరెడ్డి, కులయప్ప, నరసింహారెడ్డి, వలంటియర్లు, వైఎస్ఆర్ సీపీ కార్యర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లి తాలూకా సిఐగా ఎన్. శేఖర్

– అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం..



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** మదనపల్లి తాలూకా సీఐగా ఎన్. శేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సిఐగా పనిచేసిన సత్యనారాయణ బదిలీపై అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయ విఆర్ కు వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ ఎన్ శేఖర్ మీడియాతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో పలుచోట్ల విధులు నిర్వర్తిం చానని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు బదిలీపై ఇక్కడికి వచ్చి మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ సిఐ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిం దన్నారు. తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్య కలాపాలు, జూదాలు, నేరాలు, కర్ణాటక మద్యం అక్రమ రవాణా, గంజాయి రవాణా, అమ్మకాలు, నాటు సార తయారీ వంటి వాటిపై ప్రత్యేక నిఘా పెంచి, అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తానని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రజలు తమ సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా వచ్చి తనను సంప్రదించాలని కోరారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తన ఫోన్ నెంబర్ 9440796742 కు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టాలి : బిజెపి డిమాండ్



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్** : కేంద్ర ప్రభుత్వము పేద ప్రజలకు ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యాన్ని అధికార పార్టీకి చెందిన కొంతమంది దళారులు అడ్డదారిలో అమ్ముకొని సొమ్ము చేసుకుంటారని తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజవర్గ పరిధిలో కేంద్ర ప్రభుత్వము నిరుపేదలకు ఉచితంగా ఇచ్చే ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన రేషన్ బియ్యాన్ని అధికార పార్టీ నాయకులు రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై అడ్డదారిలో ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని తుకాలలో కుడా అరకిలో నుండి కిలో చొప్పున తక్కువ ఇస్తూ మోసం చేస్తూన్నారని తక్షణమే ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగస్వరం యువరాజు, కుందవరం పుష్పరాజు, షేక్ షరీఫ్, నాసరి సునీల్ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక పెన్షన్‌లు పెంచాలి

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర



**రామాపురం మేజర్‌న్యూస్ :** సామాజిక పెన్షన్లను పెంచాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు సుమిత్ర అన్నారు. మండలం లోని నల్లగుట్ట పల్లి, భయ రెడ్డి గారి పల్లి గ్రామ సచివాలయల్లో సోమవారం మహిళా కార్యకర్తలతో కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధాప్య, వితంతు పెన్షన్లు 6000 రూ/ లకు పెంచాల నీ దివ్యాంగుల పెన్షన్ 7000 రూ/ లకు పెంచాల నీ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు సుబ్బమ్మ లక్ష్మీదేవి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వ్యతిరేక కొత్త చట్టం ఏపీ భూ హక్కుల చట్టం 2022ను వెంటనే రద్దు చేయాలి




భూ చట్టంపై ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ప్రజా వ్యతిరేక కొత్త చట్టం ఏపీ హక్కుల చట్టం 2022ను వెంటనే రద్దు చేయాలని జమ్మలమడుగులో బార్ అసోసియేషన్ న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. సోమవారం జమ్మలమడుగు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవగుడి నారాయణరెడ్డి మాట్లాడుతూ కొత్తగా వచ్చినటువంటి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆ చట్టం వలన ప్రజల అనుమతి లేకుండానే ఒకరి పొలం ఇంకొకరికి మార్చడం మరియు సివిల్ కోర్టుకు అధికారం లేకుండా కేవలం రెవెన్యూ అధికారికి మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టాన్ని రూపకల్పన చేశారు. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జమ్మలమడుగు బార్ అసోసియేషన్ న్యాయవాద బృందంర్యాలీచేసి చట్టాన్ని ఉప సంహరించుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకే లారీ అసోసియేషనుకు స్థల పరిశీలన



ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నిబంధనల మేరకే లారీ అసోసియేషన్ స్థల పరిశీలన జరిగిందని మదనపల్లి నియోజకవర్గం వైఎస్సార్సీపీ నాయకులుపేర్కొన్నారు.ఇందులో వివాద రహితుడైన ఎమ్మెల్యే నవాజ్ బాషాపై భూకబ్జా ఆరోపణలుచేయడంఅర్థరహితమన్నారు.స్థానిక వైయస్ ఆర్సీపీ కార్యాల యంలో లారీ అసోసి యేషన్‌స్థల వివాదానికికు సంబంధించి ఎమ్మెల్యేపై వచ్చినఆరోపణలను ఖండించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని లారీ యజ మానులు, కార్మికులు కలిసి,ట్రాన్స్ పోర్ట్ రంగంపై అవగాహన కలిగిన వ్యక్తిగా,తమ సమస్యల పరిష్కారానికి పెద్దదిక్కుగా ఉంటారనే ఉద్దేశంతో అసోసియేషనుకు ఎమ్మెల్యే నవాజ్ బాషాను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారన్నారు.దాదాపు 25 ఏళ్లుగా లారీ అసోసియేషన్ కు శాశ్వత భవనంతో పాటుగాలారీలపార్కింగ్‌కోసంస్థలం కేటా యింపుపై యజమానులుప్రయత్నాలు చేస్తూనే ఉన్నారన్నారు. ఎమ్మెల్యే ఈ సమస్యపై మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారన్నారు.వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ,మార్కెట్ విలువ చెల్లించి స్థలాన్ని కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు.రెవెన్యూ అధికారులు మండలంలోని వలసపల్లె గ్రామం సర్వేనెం 711/1లో స్థలాన్ని కేటాయించేందుకు సుముఖత తెలుపుతూ దరఖాస్తుచేసుకోవాలనిచెప్పారన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ వలసపల్లెకు చెందిన వైకాపా నాయకులు నాగరాజ రెడ్డి హైకోర్టు నుంచి స్టే తేవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రామసముద్రం జెడ్పీటీసీ సీహెచ్ రామచంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు కేశవరెడ్డి, రెడ్డిశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డి, నందారెడ్డి,సదాశివరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, సిద్ధల వేమారెడ్డి, విశ్రాంత ఏఈ సదాశివరెడ్డి, శశిధరరెడ్డి, రమణారెడ్డి, మహదేవరెడ్డి, బాబురెడ్డి, రామ్మోహన్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# కార్తిక వనభోజనాల కార్యక్రమం...




**బద్వేల్ మేజర్‌న్యూస్** : ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు ఆధ్వర్యంలో కార్తిక వనభోజనాలు కార్యక్రమాన్ని కొల్లూరు మూకాంబికఅమ్మవారిదర్శనంఅనంతరము నిర్వహించారు ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర ఆధ్యాత్మిక యాత్రను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు చాటకొండవెంకట నాగేశ్వరావు ను వర్తక సంగం మాజీ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు మాజీ కమిటీ సభ్యులు రిటైర్డ్ లెక్చరర్ కొలిశెట్టిసుబ్బారావుచిన్ని శీను వల్లంకొండ సత్యనారాయణ దేవతి సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా మండలి ఉపాధ్యక్షులు కొండపల్లి దేవి బద్వేల్ మహిళా మండలి సభ్యులు దేవత లలిత ఉరిమి పద్మావతి తులసి వరలక్ష్మి వల్లంకొండు శారద కొండపల్లి సుగుణ తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ రేషన్ బియ్యం స్వాధీనం



**చెన్నూరు మేజర్ న్యూస్:** చెన్నూరులోని బస్టాండ్ వద్ద ఉన్న సచివాలయం పరిధిలోని రసూల్ బేగ్ అనేవ్యక్తికి చెందిన అద్దె గదిలో మండల వ్యాప్తంగా సేకరించిన ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణాచేయుటకుసిద్ధంగా ఉన్నారని సమాచారంతో తనిఖీ నిర్వహించి స్వాధీనం చేసుకున్నామని విజిలెన్స్ అండ్ ఇన్ఫోసిమెంట్ ఇన్స్పెక్టర్ జి ఈదురు భాష,బాలగంగాధర్ రెడ్డిలు తెలిపారు.ఈ మేరకు సోమవారం వారు రీజనల్ విజిలెన్సు అండ్ ఎన్ఫోర్సుమెంట్ అధికారి,షేక్ మాసుం బాష ఆదేశాల మేరకు ఉదయం 08.00 గంటలకు చెన్నూరు టౌన్ సచివాలయం ప్రక్కన ఉన్న గల డోర్ నెంబర్ 5/85 రసూల్ బేగ్ అనే వ్యక్తికి చెందిన అద్దె గదిలో అక్రమంగా సేకరించిన ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని నిల్వ వుంచి రవాణా చేయుటకు సిద్దముగా ఉన్న స్థలం వద్దకు వెళ్లి తనిఖీ చేయగా సదరు రూములో వివిధ రంగులు గల ప్లాస్టిక్ సంచులలో 115 బస్తాలలో 5,666 కిలోలు గల పిడిఎస్ రేషన్ బియ్యంను గుర్తించడం జరిగిందన్నారు.సదరు బియ్యం చెన్నూరుకు చెందిన కొండూరు హరిక్రిష్ణ అనే వ్యక్తి తన యజమాని అయిన చెన్నూరు టౌన్ కు చెందిన కాటం వీరబ్రహ్మయ్య ఆదేశాల మేరకు చెన్నూరు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి పిడిఎస్ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొని వాటిని అధిక ధరలకు అమ్ముతున్నట్లు తెలిసిందన్నారు.115 బస్తాలతో కూడిన 5,666 కిలోలు గల పిడిఎస్ రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం మొత్తం విలువ రూ 2,35,139/- లుగా ఉందని సదరు బియ్యాన్ని పంచనామా ద్వారా స్వాధీనపరచుకుని చెన్నూర్ సిఎస్ డి టి అయిన పి.ఎం.వి.మనోజ్ అప్పగించి ఈ అక్రమ రవాణాకు సహకరిస్తున్న చెన్నూరుకు చెందిన కాటం వీర బ్రహ్మయ్య కొండూరు హరి క్రిష్ణలపై చెన్నూరు పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయడమైనదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జె. మురళీకృష్ణ అగ్రికల్చర్ ఆఫీసర్,చెన్నూరు విఆర్ఓ శ్రీనివాసులు,విజిలెన్స్ కానిస్టేబుల్ కె.నాగేశ్వర రావు,రంతు బాష తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

## తెలుగునాడు రైతుసేవా సమితి రాష్ట్ర అధ్యక్షులుకాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గంలోని వివిఎన్‌పల్లె మం డలంలో నెలకొన్న కరువు పరిస్థితుల దుష్ట కరువు మండలంగా ప్రకటించాలని దాని కోసం మండల రైతుల కోసం వి ఎన్ పల్లె .నాయ కులు ,ప్రజా సేవకుడు, రైతన్నల శ్రేయోభిలాషి,కాశీభట్ల సాయినాధ శర్మ ఆధ్వర్యంలో వీరపునాయుని పల్లె మం డలంలో రైతన్నలతో కలిసి7-12-2023న శాంతియుత ప్రదర్శన కమలాపురం నియో జకవర్గంలో కరువు విలయతాండవం చేస్తున్నప్పటికీ కమలాపురం నియోజకవర్గాన్ని కరువుప్రాంతంగారాష్ట్రప్రభుత్వం ప్రకటించకపోవడం చాలా విచారకరం. నియోజక వర్గంలోని "వీరపునాయునిపల్లె మండలం" ప్రధానంగా గత అనేక దశా బ్దాలుగా "కరు వుకు నిలయంగా" మారి నప్పటికీ, శాశ్వత కరువు నివారణ చర్యలు తీసుకోకపోవడంతో మండల రైతంగానికి శాపంగా మారుతోంది. వి.ఎన్.పల్లెమండలంలో నిర్మించిన "సర్వ రాయ సాగర్ ప్రాజెక్ట్" రైతుల ప్రయోజనార్థమా? లేక పాలకుల, వ్యాపార అవ సరాల కోసమా?. సర్వరాయసాగర్ అసంపూర్తి కాలువల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి మండల రైతంగానికి ప్రతి ఎకరాకు పంటల సాగు కోసం, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి."ఖరీఫ్, రబీ" రెండు సీజన్లలోను పంటలు సాగు చేసి "అతివృష్టి, అనావృష్టి" కారణంగా నష్ట పోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం "ప్రత్యేక పరిహార ప్యాకేజీ" ప్రకటించాలి.సర్వరాయ సాగర్ "ప్రధాన కాలవల నుండి పిల్ల కాలవలు అనుసంధానం చేసి రేగడి భూములను సస్య శ్యామలం" చేసే విధంగా ప్రణాళికలు రూపొందించి తక్షణమే అమలుపరచాలి.సర్వరాయ సాగర్ కాలువల నుండి వస్తున్న కలుషిత నీటిని నిర్మూలించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు, మూగజీవాలకు మంచి కలుషితం లేని త్రాగునీరు కాలువల ద్వారా సరఫరా అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. పులివెందుల డ్రైనేజీ నీటిని పాలగిరి వంక లోకి వదులుతుండడంతో మురికి నీరుతో వి.ఎన్. పల్లె మండలంతో పాటు, పాపాగ్ని నది కూడా తీవ్రంగా కలుషితం అవుతుంది. కావున పులివెందుల డ్రైనేజీ వాటర్ ను పాలగిరి వంక లోకి వదలకుండా, తక్షణమే నిలిపివేయాలి. అని గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు, అనావృష్టి కారణంగా పంటలు నష్టపోయిన " రైతాంగానికి నష్టపరిహారం" అందించాలి. పై సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుని రైతాంగాన్ని ఆదుకోవడంకోసండిమాండ్ చేస్తూ మండలం లోని రైతులతో కలిసి 7-12-2023 న ఉదయం 10:30 గంటలకు "వీరపునాయుని పల్లె గ్రామ నడిబొడ్డు నుంచి, తహశీల్దార్ కార్యాలయం" వరకు రైతులతో ప్రదర్శనగా వెళ్లి తహశీల్దార్ వారికి వినతి పత్రం అందించడం జరుగుతుంది, మండలంలోని రైతులందరూ ఐకమత్యంగా రాజకీయాల కతీతంగా, ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రతి ఒక్క రైతు కుటుంబాన్ని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగునాడు రైతుసేవా సమితి,వీరపునాయుని పల్లె మండల రైతాంగం,


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# మిచౌంగ్ తుఫాన్ వల్ల జాగ్రత్తలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ గిరీష

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :**అన్నమయ్య జిల్లా పై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థలకుమంగళవారంసెలవు దినం ప్రకటిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రైల్వే కోడూరు, రాజంపేట, తదితర ప్రాంతాలలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ కోరారు. ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయనివాతావరణశాఖసూచన మేరకు, అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు విద్యాసంస్థలకు మంగళవారం సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కార్తీక మాస పూజలకు పోటెత్తిన భక్తులు

## పుష్పగిరి క్షేత్రంలో దీపాలంకరణ..



**వల్లూరు మేజర్ న్యూస్ :** కార్తీక మాసంలో శ్రీ కామాక్షి సమేత వైద్యనాథేశ్వర స్వామినిదర్శించుకునేందుకువచ్చిన భక్తులతో పుష్పగిరిక్షేత్రం జనసంద్రమైంది. సోమవారం మూడవ కార్తిక ఉత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున మహిళలు వెలిగించిన కార్తీక దీపాలతో నది పరిసరాలు, ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలుగొందింది. జిల్లా నల్ల మూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. కొండపైన వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీ సంతాన మల్లేశ్వర స్వామి, రాజ్యలక్ష్మి దేవి అమ్మ వారు ఆంజనేయ స్వామి గ్రామంలోని శ్రీ కామాక్షి వైద్య నాదేశ్వర స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ పుష్పగిరి పుణ్యక్షేత్రం రెండవ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచడంతో ఇక్కడ ఉన్న దేవత మూర్తులను దర్శించడం వల్ల ఎంతో పుణ్యఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం..

# యానాది కాలనీలో బాబు షూరిటీ...భవిష్యత్తుకు గ్యారంటీ

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** బాబుషూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో 26వరోజు సోమ వారం సాయంత్రం గోపవరం పంచాయితీ యానాదికాలనీలో తెలుగుదేశంపార్టీ ముందస్తు మానిపెస్టోను ఇంటింటా మాజీ ఎమ్మెల్యే నంద్యాలవరదరాజులరెడ్డి ప్రచారం లో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల యొక్క ముందస్తు మానిపెస్టోను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబు ని ముఖ్యమంత్రిని చేయాలని కోరుతున్న మాజీఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి,స్థానిక నాయకులుద్వారకచర్లరాఘవరెడ్డి,జిసీపుల్లయ్య పెద్ద కులయప్ప సుబ్బారాయుడుమస్తాన్ రాజు రాముడు అస్సాన్‌శివమాజీకౌన్సిలర్లుపాములేటి నరసింహులు, యర్రన్న,భోగాలగంగిరెడ్డి, మాజీ ఎంపిపిగురివిరెడ్డి, మాజీసర్పంచ్‌వెలువలికృష్ణారెడ్డి,నాయకులు నంద్యాల హరి నాథరెడ్డి గూడామల్లి వంగల నారాయణరెడ్డి రిటైర్డ్‌డిఇశివారెడ్డిమార్తలగురివిరెడ్డి నంద్యాల ముకుందరెడ్డి చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య నక్కలదిన్నె సుబ్బారెడ్డి వద్దిఓబుళేసు దోడియం వెంకటసుబ్బారెడ్డి ఉప్పలూరుశ్రీనివాసులరెడ్డివెంకటస్వామిబిబాబు చౌట పల్లె రమణారెడ్డి ఈశ్వరరెడ్డి నక్కలదిన్నె దానియేలు మైనార్టీ నాయ కులు గఫార్ ఖాదిర్ పాల్గొన్నారు.



# కులగణన రౌండ్ టేబుల్ సమావేశానికి తప్పక హాజరు కావాలి



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగాప్రవేశపెడుతున్న కులగనున రౌండ్ టేబుల్ సమావేశం బుధవారంఉదయం10గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం సభా భవనం తాసిల్దారు ఎంపీడీవో అధ్యక్షతన జరుగు తుందని మండల ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు అన్ని కులా సంఘల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలి అని అని వారికి తెలియజేయడంజరిగిందనికావున కార్యక్రమానికి హాజరై వారి వారి అభిప్రాయాలను తెలియజేయవలసి ఉంటుందని ఎంపీడీవో తెలియజేశారు ఇక్కడ జరిగిన చర్చ సమావేశా వివరాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని ఆయన అన్నారు

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టాలి : బిజెపి డిమాండ్


మాట్లాడుతున్న మేకల ఆంజనేయులు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్** : కేంద్ర ప్రభుత్వము పేద ప్రజలకు ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యాన్ని అధికార పార్టీకి చెందిన కొంతమంది దళారులు అడ్డదారిలో అమ్ముకొని సొమ్ము చేసుకుంటారని తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు మేకల అంజ నేయులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజవర్గ పరిధిలో కేంద్ర ప్రభుత్వము నిరుపేదలకు ఉచితంగా ఇచ్చే ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన రేషన్ బియ్యాన్ని అధికార పార్టీ నాయకులు రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై అడ్డదారిలో ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని తుకాలలో కుడా అరకిలో నుండి కిలో చొప్పున తక్కువ ఇస్తూ మోసం చేస్తూన్నారని తక్షణమే ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగస్వరం యువరాజు, కుందవరం పుష్పరాజు, షేక్ షరీఫ్, నాసరి సునీల్ తదితరులు పాల్గొన్నారు

# ముక్కోండపై నెలకొన్న ముక్కంటి మల్లేశ్వర స్వామి పూజలు




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** చిన్నయ్యగారి పల్లె గ్రామ సమీపంలో ముక్కోండపైనెలకొన్న ముక్కంటి మల్లేశ్వర స్వామి ఆలయంలోమూడవ కార్తీకసోమవారంపూజారులతో పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగింది.ఇందులోభాగంగాచిన్నయ్య గారి పల్లి గ్రామ ప్రజలఆధ్వర్యంలో మంచినీటి వసతి ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

# తమ పెద్దమ్మ రెడ్యం యల్లమ్మ అంత్యక్రియల్లో పాల్గొని,పాడే మోసిన రెడ్యం సోదరులు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామానికి చెందిన తమ పెద్దమ్మ శ్రీమతి రెడ్యం యల్లమ్మ ఆదివారం మృతిచెందారు.సోమవారం జరిగినఅంత్యక్రియల్లో తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి,ఎ.పి.యస్. ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి,తెదేపా సీనియర్ నేత కె. సి.కెనాల్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, తెదేపా మండల సీనియర్ నేత రెడ్యం నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొని పాడే మోశారు. అంత్యక్రియలు పూర్తి అయ్యేంతవరకు రెడ్యం కుటుంబంతో పాటు బంధువులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంఘీభావన్ని ప్రకటించారు.వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు,బంధువులు పాల్గొన్నారు.



# అకారణంగా తొలగించిన వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

– బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ డిమాండ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో అకారణంగా తొలగించిన వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ డిమాండ్ చేశారు.ఆయన ఆధ్వర్యంలో మద నపల్లి మున్సిపాలిటీ ముందు బీఎస్పీ నాయకులు, వాలంటీర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బందెల గౌతం కుమార్ మాట్లాడుతూ స్థానిక పదవ వార్డులో పనిచేస్తున్న సంధ్యారాణి, రవి కుమార్లను జగనన్న ఆరోగ్య సురక్ష ఆయు ష్మాన్ భారత్ ఈకేవైసీలు చేయలేదని కార ణాలు చూపించి వారిని తొలగిం చడం జరిగిం దన్నారు.కానీ వాస్తవానికి వారిడేటా ప్రకారం వారు తీసుకున్న టువంటి వాళ్లకి ఇచ్చినటువంటి టార్గెట్లు వారు 100% పూర్తి చేశారన్నారు. కానీ కక్ష సాధిం పు ధోరణితో వారిని ఉద్యోగం నుంచి తొలగించడం జరిగిందన్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి వాలంటీర్లను తన మాస పుత్రికలని చెబుతూ ఉంటే మరి మదన పల్లిలో కొంతమందిని తొలగించడం సమంజసం కాదన్నారు.వాలంటీర్లు నేటిసమాజంలో మీపార్టీలకు పనిచేస్తే ఒకరకంగా,లేక పోతే ఇంకో రకంగా వ్యవహరిస్తూ వారిని తొలగిస్తే ఎటుకా కుండా పోయే పరిస్థితికి వారిని తీసుకొ చ్చారు.ఈ పరిస్థితి మారాలని, మదనపల్లి నియోజకవర్గంలో ఎవరైతే వాలంటీర్లుగా తొలగించబడ్డారో వారి పక్షాన కచ్చి తంగా పోరాటం చేస్తామని,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని లేకపోతే వారు ఎటు కానీ వ్యక్తులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనుక వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే సాధా రణంగానే దళిత మైనార్టీ వ్యతిరేకి దానికి త్వరలోనే సాక్షాధారంతో ముందుకు వస్తామనితెలియజేశారు.అధికారులసైతం ప్రజాప్రతి నిధులు చెప్పినవన్నీ చేయకూడదని, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తే ఖచ్చితంగా చట్టపరమైన శిక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం మదనపల్లి మున్సిపల్ కమిషనరుని ఈ సమస్యపై సంప్రదించి వారికి సత్వర న్యాయం చేయాలనిడిమాండ్చేశారు.ఈ కార్యక్రమంలో వాలం టీర్లుసంధ్యారాణి,రవికుమార్బీఎస్పీ నాయకులు రమణ,బాలాజీ,శివ,శీను, ప్రశాంత్,లక్ష్మీపతి, అనిల్, కన్నా,ప్రసాద్ రెడ్డి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎన్నికల ముందు ఎమ్మెల్యే రాచమల్లు హామీలు ఎందుకు నెరవేర్చలేదు....టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్

**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా వాసి సీఎం జగన్ మోహన్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గెలుపొందినా, ప్రజలకు ఎన్నికలకు ముందు రాచమల్లు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదని టిడిపి ఇంచార్జ్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ ప్రజా సంకల్ప యాత్ర సమయంలో జగన్, తాను గెలుపొందిన తర్వాత తనకు మంత్రి పదవి వద్దని, నియోజకవర్గ అభివృద్ధికి సంవత్సరానికి 500 కోట్ల నిధులు ఇవ్వాలని, ప్రొద్దుటూరు ను అభివృద్ధి చేసి చూపిస్తానని రాచమల్లు తెలిపారని గుర్తు చేశారు. ఆ ప్రకారం నిధులు తీసికొని వచ్చింది లేనిది ఎమ్మెల్యే ప్రొద్దుటూరు ప్రజలకు తెలపాలన్నారు. ప్రొద్దుటూరు కు మెడికల్ కాలేజ్ తెస్తానని ఎమ్మెల్యే చెప్పారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో పాఠశాలలు మూసివేత కు గురయ్యాయని, మరి కొన్ని పాఠశాలలు సమీపంలోని పాఠశాలల్లో విలీనానికి గురయ్యాయని విమర్శించారు. కేవలం పాఠశాలలకు రంగులు వేసి అభివృద్ధి అంటే ఎలా అని ప్రశ్నించారు. ఒక తల్లికి ఎంతమంది పిల్లలు వున్న ఇస్తామని చెప్పిన అమ్మఒడి ఒకరికే ఇవ్వడం, ఆంక్షలతో ఇవ్వడం కనిపీయడం లేదా అన్నారు. ప్రొద్దుటూరు లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేదని, డాక్టర్లు, నర్సుల కొరతతో పాటు మౌలిక సదుపాయాలు కొరవడ్డాయన్నారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, నీటి సమస్య ప్రొద్దు టూరు నియోజకవర్గంలో వున్నాయని తెలిపారు. కుందూ పెన్నా వరద కాలువ అటకెక్కించారని,ట్రాఫిక్‌సమస్య పరిష్కారం కాలేదని, పేదలకు ఇంతవరకు ఇళ్లు ఇవ్వ లేదని విమర్శించారు. యువత నిరుద్యోగ సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదనవ్యక్తంచేశారు. ఎమ్మెల్యే ప్రొద్దుటూ రు లో ఆయన అన్నతో కలిసి ఏర్పాటు చేస్తానన్న పరిశ్రమలు ఏమయ్యాయో తెలపాలన్నారు. ఎమ్మెల్యే ఎక్కువగా వెళ్లే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కాంపౌండ్ వాల్ కూడా 5 సంవత్సర ములుగా నిర్మించలేదని దుయ్యబట్టారు. ప్రజలు ఈ విషయాలను గమనించి 2024లో తనను గెలిపిస్తే శాంతియుత ప్రొద్దుటూరు ను స్థాపించి అభివృద్ధి చేస్తానని తెలిపారు.



# మిచౌంగ్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– జనసేన పార్టీ తరపున హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు – జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మిచౌంగ్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుఫానుగా మారి ఉమ్మడి చిత్తూరు జిల్లాలైన తిరుపతి, అన్నమయ్య,చిత్తూరు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు.ఈ తుఫాను ప్రభావం మదనపల్లి నియోజకవర్గంలోపైన ఉందన్నారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో



హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేసి వాలంటీర్లను నియమించడం జరిగిందన్నారు.కావున నియోజక వర్గంలో తుఫాను కారణంగా ఇబ్బంది పడే ప్రజలకు జనసేన పార్టీ తరపున తాను తన కుమా రుడు జనసేన యువ నాయకుడు శ్రీరామ హరి హరన్ అందుబాటులో ఉంటా మన్నారు. ఆశ్రయం, ఆహా రం,ఇతరుఏఅవసరాలకైనా ప్రజలు 99633 25266, 9392121945, 8919226 698, 8106089699 అనే మొబైల్ నెంబర్లను సంప్రదిం చాలన్నారు.విపత్కరపరిస్థితుల్లోజనసేన పార్టీ ప్రజ లకు అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం శుభపరిణామం

– టిడిపి రాజంపేట పార్లమెంటు అధికారి ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం శుభపరిణామమని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికారి ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు.సోమవారం నిమ్మ నపల్లి కూడలిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల్లో కెసిఆర్ నాయకత్వంలోని భారాస ఓడిపోవడం,రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ విజయం సాధిం చడం చాలా సంతోషదాయ కమైన విషయ మన్నారు.కెసిఆర్ వ్యక్తిగత శైలి కారణంగా పార్టీ అభ్యర్థులు ఓటమి చెందడం జరిగిం దని,ప్రజాస్వా మ్యవాదిగా తెలంగాణ సెంటిమెంటుతో ఎదిగిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు ప్రజాస్వామ్య లక్షణాలను వదిలేసి ఒక నియంతగా మారిపోయాడని, అధికా రం లోకి వచ్చాక కుటుంబ పాలనకు తెరతీసాడని విమర్శించారు.అతని కుటుంబంలో అతని కుమారుడు కేటీఆర్,కుమార్తె కవిత,మేనల్లుడు హరీష్ రావుకు దగ్గరి బంధువు ప్రభాకర్ రావుకు దూరపు బంధువుకు మంత్రి పదవులను ఇచ్చి కుల పాలన చేశాడని ఆరోపించారు.ఫలితంగా ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఎదురైందని దళితులకు ముఖ్య మంత్రి పదవి ఇస్తానని చెప్పి మాట తప్పాడని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మాట తప్పాడని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని తప్పాడని,దళిత బందు పేరుతో అవినీతి అక్రమాలు చేశారని అహంకారంతో పాలన కొనసాగించాడని అతని అహంకారమే అతనికి చెంపపెట్టుగా మారిం దన్నారు.ఏపీలో పాలన పూర్తిగా గాడి తప్పిందని,



అభి వృద్ధి లేదని అధికారులలో తన సామాజిక వర్గానికి చెందిన వారినే నియమించుకు న్నార న్నారు. నామినేటెడ్ పదవులలో 80 శాతం తన సామాజిక వర్గానికే పదవులు ఇచ్చారని,ఇప్పటికి ప్పుడు ఎన్నికలు జరిగితే తెలంగాణ కన్నా ఘోరంగా ఏపీలో అధికార పార్టీ ఓటమి చెందడం ఖాయమని తెలి పారు.ఈ సమావేశంలో నరసింహారెడ్డి, రామ చంద్ర నాయుడు,రెడ్డెప్ప,రాంబాబు పాల్గొన్నారు.

## విజయ గ్రూప్ ఆఫ్ హోటల్స్ ఆధ్వర్యంలో శ్రీ కాశీ విశ్వనాథ ఆలయంలో అన్నదానం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని శివాలపల్లె గ్రామ పరిధిలో వెలసిన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విజయ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత ఇందిరెడ్డి మాధవరెడ్డి,ఇందిరెడ్డి వెంకటసుబ్బమ్మ దంపతుల ఆధ్వర్యంలో కార్తీక మాస మూడవ సోమవారం సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, కాసిం ఖాన్,తిమ్మారెడ్డి తోపాటు మాధవ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా వీరిని ఆలయ మర్యాదలతో ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఇందిరెడ్డి మాధవరెడ్డి దంపతులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా శివాలపల్లె గ్రామ పరిధిలో వెలసిన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి సన్నిధిలో కార్తీక మాస మూడవ సోమవారం ఆలయానికి వచ్చే భక్తులకు,గ్రామ ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 7 నుండి 8వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. భక్తులందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్లను కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి మహేశ్వర్ రెడ్డి,జ్యోతి, చంద్రారెడ్డి,తిమ్మారెడ్డి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వేదవ్యాస డిగ్రీ కళాశాల డే ఉత్సవాలు



**ప్రొద్దుటూరు, ప్రతినిధిమేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని వై. ఎం.ఆర్ కాలనిలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం లో శ్రీ వేదవ్యాస కాలేజి డే వేడుకలు సోమవారం ఘనంగా జరగాయి. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ తర్వాత సాఫ్ట్వేర్ రంగంతో పాటు ఐఎఎస్,ఐపిఎస్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ లలో కూడా రాణించాలన్నారు. అలాగే ఏ రంగంలో వున్న ప్రముఖ స్థానంలో వుండాలన్నారు. తర్వాత కళాశాల ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. అధ్యాపకుడు సుబ్బయ్య మాట్లాడుతూ మీరు ఎంతటి ఉన్నత స్థితిలో లో ఉన్న తల్లిదండ్రుల బాధ్యత మరువ రాదన్నారు. అధ్యాపకుడు కోదండపాణి మాట్లాడుతూ డిగ్రీ కాలేజీలో జరుగు క్యాంపస్ ప్లేస్మెంట్లు లలో ఎంపిక అవుటకు బాగా కృషి చేయా లన్నారు. క్యాంపస్ ప్లేస్మెంట్స్‌లో మరిన్ని ఉద్యోగాలు సాధించి వేద వ్యా స డిగ్రీ కాలేజీ కి జిల్లా స్థాయిలో మంచి పేరు రావాలని అన్నారు. మాదాసు మురళీ మాట్లాడుతూ విద్యార్థులు విలువ లతో కూడిన విద్యను అభ్యసించల న్నారు .ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకొన్నాయి. కార్యక్రమంలో నాగరాజ, యా సిన్,లక్ష్మిరెడ్డి, అధ్యాపక,అధ్యాపకేతరవిద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ విజయం హర్షణీయం

- ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో సంబరాలు
- పీలేరు నియోజకవర్గ కేంద్రంలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్న ఎన్.ఎస్.యూ.ఐ, కాంగ్రెస్ నాయకులు

**పీలేరు మేజర్ న్యూస్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ యువనేత,ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ అన్నారు.సోమవారం పీలేరు అంబేద్కర్ కూడలి నందు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ త్వరలో ఏపీలో జరగబోవు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలపై తెలంగాణ ఎన్నికల ఫలితాల ప్రభావం చూపుతుంద న్నారు.మొదటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాలు నెహ్రూ కుటుంబానికి,కాంగ్రెస్ పార్టీకి కంచు కోటల న్నారు. 1977లో,1980లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో 42 సీట్లలో 41 సీట్లు



కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు.గత వైభవం రెండు తెలుగు రాష్ట్రాల్లో తిరిగి వస్తుందని, చరిత్ర పునరావృతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నట్లే, ఏపీలో రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ అధికా రంలోకి వస్తుందన్నారు.వ్యవసాయ రుణమాఫీ, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు రూ.6 వేలు, ప్రత్యేక హోదా అమలు, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల ఖండ్ తరహా అభివద్ధి ప్యాకేజీ అమలు, కడప జిల్లాలో స్టీల్ ప్లాంటుతో సహా విభజన చట్టంలోని అన్ని అంశాల అమలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు యూసుఫ్, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు మహేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుపల్లి ప్రధాన రహదారి వద్ద ట్రాఫిక్ స్తంభించడంతో హుటాహుటిన చేరుకున్న కొరముట్ల

### జేసీపి సహాయంతో బండరాళ్లను తొలగిస్తున్న వైనం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రాష్ట్రంలో మీచోంగ్ తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సోమవారం బాలపల్లి వద్ద జాతీయ రహదారి ప్రక్కన వస్తున్నటువంటి జలపాతాలు ద్వారా రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ స్తంభించుకోవడంతో వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, అధికారులతో మాట్లాడి జెసిబి సాయంతో బండరాళ్లను తొలగించి పనులను ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పర్యవేక్షించారు. రహదారిలో ప్రయాణికులకు. ఆటంకం కలగకుండా తక్షణ చర్యల్ను తీసుకుని ప్రయాణించేటట్లుగా జెసిపి సహాయంతో ఎమ్మెల్యే క్లియర్ చేయించారు .ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, కుక్కలు దొడ్డి సర్పంచ్ రమణ, స్థానిక ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పి.ఆర్ హైస్కూల్ స్కూల్ కాంపౌండ్ వాల్లను నిర్మించాలి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** వందేళ్ల చరిత్ర కలిగినటువంటి పి.ఆర్ ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానం కాంపౌండ్ గోడను నిర్మించాలని ఆర్డీఓ శ్రీనివాసులు కి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడువినయ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో విద్యార్థులకు ప్రభుత్వ క్రీడా మైదానం విద్యార్థులకు అయితేనేమి అలాగే ప్రభుత్వ కార్యక్రమాలకు గానీ ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి రాష్ట్ర స్థాయి క్రీడలను కూడా ఇదే మైదానంలో జరిపారు. పట్టణంలోని చాలా మంది విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగులకు స్థానిక ప్రజలకు వ్యాయామం చేసే వారికి అందరికీ ఎంతగానో ఈ క్రీడా మైదానం ఉపయోగపడుతుంద న్నారు. అలాంటి క్రీడా మైదానాన్ని మురికి నీరు చేరి కాంపౌండ్ గోడలను పగలగొట్టి స్థానిక ఇరువైపులా ఉన్న కాలనీలకు దారిగా ఏర్పడడం చాలా దారుణం అన్నారు. అంతే కాకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులైతే మరి ముఖ్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి రాష్ట్రస్థాయి క్రీడలను భారీ సంఖ్యలో విద్యార్థులతో నిర్వహిస్తుంద న్నారు. అలాగే ఉద్యోగులు గాని ,కొంతమంది స్థానికులు గాని వ్యాయామ చేయుటకు ఈ మైదానం లో ఎక్కువగా కనిపిస్తుంటారు. అంతేకాకుండా ఇక్కడ ఇండోర్ చేయడం నిర్మించడం వలన చాలామందికి విద్యార్థులకు స్థానికులకు ప్రభుత్వ,ప్రవేట్ ఉద్యోగులకు క్రీడలను ఉల్లాసంగా ఆడుతుంటారు ఇలాంటి క్రీడా మైదానం ను కొంతమంది కాలిన డకకు దారిగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కావున కాంపౌండ్ గోడ ఆనుకొని ఉన్నటువంటి నివాస ప్రాంతాల వారు వ్యర్థమైన మురికి నీటిని గ్రౌండ్ లోకి వదులుతున్నారు. ఈ విధంగా ఉంటే క్రీడా మైదానంలో విద్యార్థులకు , వాకింగ్ , వ్యాయామం చేసేవారికి చాలా ఇబ్బంది కరంగా ఉందని తెలుపుతూ పడిపోయిన కాంపౌండ్ గోడను నిర్మించాలని తెలియజేశారు. చదివిన పూర్వకాలపు విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలను చేరుకొని ఈ పాంశాలలో పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాలు కూడా జరుపుకునేందుకు వీలుగా ప్రభుత్వ నిర్వహించే సభలకు , కార్యక్రమాలకు మైదానం చాలా ఉపయోగపడుతుంది. అంతేకా కుండా రాత్రి సమయంలో ఈ క్రీడా మైదానంలో కొంత మంది మద్యపాణ ప్రియులు విపరీతంగా మద్యం సేవించి మైదానంలోనే మద్యం సీసాలను పగలగొట్టడం, కొన్ని అసాంఘిక కార్యక్రమాలకు ఈ క్రీడా మైదానం అడ్డాగా మారిపోయిందన్నారు. ఈ అసాంఘిక కార్యక్రమాల వలన విద్యార్థులకు క్రీడలు ఆడుకోవడానికి ప్రజలకు , ప్రభుత్వ , ప్రైవేటు ఉద్యోగులు ఈ క్రీడా మైదానంలో వ్యాయామం చేసే వారందరికీ ఇబ్బందికరంగా ఉందని తెలుపుతు న్నారు. కావున వీటి పైన కఠినమైన నిర్ణయం తీసుకొని చర్యలు చేపట్టి, పడిపోయినటువంటిప్రహరీ గోడను నిర్మించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, రాజేష్ , హర్షవర్ధన్ , సంతోష్ చరణ్ తేజ , ధరణి , మహేష్ , నాగేంద్ర విష్ణు నాగ సంతోష్ , పవన్ , విద్యార్థులు పాల్గొన్నారు.





# ముస్లిం సోదరుల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయండి

### టీడీపీ జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా:పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ నెల6న బుధవారం ఉదయం 10గంటలకు జరిగే ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి టీడీపీఅనుబంధసంఘంముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాఖ్ అహ్మద్ ముఖ్య అతిథిగా రాను న్నారని, పీలేరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలు, గ్రామీణ ప్రాంతాలవారిగాటీడీపీఅనుబంధ సంఘాలు, ముస్లిం, మైనారిటీ సోదరులు, నల్లారి అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఆత్మీయ సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అగస్త్యేశ్వరాలయంలో కార్తీక మాస మూడవ సోమవారం ... ఆకాశ దీప సేవ



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంనందుకార్తీక మాస మూడవ సోమవారం సంద ర్భంగా ప్రాతః కాలం నుండే స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్రనామకుంకుమార్చనలు, విశేషంగా దేవాల యంలో ఆకాశ దీప సేవ, కేదార నోములు, కార్తీక దీపాలసేవహరికథకార్యక్రమాలు ఘనంగా నిర్వ హించారు. ఈవో అండ్ అసిస్టెంట్ కమిషనర్ శంకరబాలాజీ,ఆలయచైర్మన్‌కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఫినాయిల్ తాగిన భవన కార్మికుడు



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కుటుంబంలో ఆర్థిక సమస్యల కారణంగా మద్యం మత్తులో ఓ భవన కార్మికుడు ఫినాయిల్ తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. సోమవారం మదనపల్లి మండలంలో జరిగిన ఘటనపై తాలూకా పోలీసుల కథనం.. మండలంలోని కొండా మర్రిపల్లి పంచాయతీ, ఇసుకనూతి పల్లిలో ఉంటున్న రెడ్డప్ప కొడుకు ఎస్ రమేష్ (26) భవన నిర్మాణం పనులు చస్తూ భార్య పిల్లల్ని పోషించుకుని జీవనం సాగి స్తున్నాడు. ఈ క్రమంలో వారం రోజులుగా కూలి పనులుదొరకకపోవడంతో ఇంట్లో ఆర్థిక సమస్యలు అధికమై మనస్తాపం చెందాడు. మద్యం మత్తులో ఇంట్లో ఉన్న ఫినాయిల్ తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. బాధితున్ని కుటుంబీకులు జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్సలు పొందుతున్నాడు. ఘటనపై తాలూక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా రామలింగేశ్వర స్వామికి అన్నాభిషేకం

**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక ఎర్రగుంట్ల రహదారిలో పెన్నా నది తీరంలోని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర దేవస్థానం శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మూడవ సోమవారం సందర్భంగా ఉదయము మూల విరాట్ లకు విశేషమైన అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానములో మరియు శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో మూలవిరాట్ లకు అన్నాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నము ఆలయములో భక్తులచేభగవద్గీతపారాయణం,భక్తులకుఅన్నప్రసాదవితరణచేశారు. సాయంత్రంమహిళలుపెద్ద ఎత్తున దీపాలు వెలిగించి కుంకుమార్చన లో పాల్గొన్నారు. రాత్రిశ్రీగంగారాజరాజేశ్వరిసమేతశ్రీముక్తిరామలింగేశ్వర స్వామి ఉత్సవమూర్తుల గ్రామోత్సవము మేళ తాళాల మరియు పల్లా నర్సయ్య వారి జ్యోతులతో ఊరేగింపు రామేశ్వరం పురవీధుల గుండా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పల్లేటి శంకర్ రెడ్డి కార్య నిర్వహణ అధికారి బివి నర్సయ్య ధర్మకర్తల మండల సభ్యులు రామేశ్వరం గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## హర హర మహాదేవ శంభో శంకర

– శైవ క్షేత్రాలకు తరలి వెళ్లిన భక్తులు

– భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



గోపులాపురం వద్ద శివాలయంలో పూజలు అందుకున్న శివుడు

**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం మూడవ సోమవారం పుర స్కరించుకొనిదువ్వూరు మండ లంలోని శివ ఆలయాలు భక్తులతో హరి హరణామ స్మరణతో పో టెత్తిపోయాయి. భక్తులు హర హర మహాదేవ శంభో శంకర అంటు క్యూలో నిలబడి శనివారం శివుని దర్శించుకున్నారు.మండలం పరిధి లోని గోపులాపురం క్రాస్ రోడ్డువద్ద గల శివాలయం నందు, ఇడమడక, గొల్లపల్లె,పుల్లారెడ్డి పేట,పెద్దసింగన పల్లె, చింత కుంట,దువ్వూరు, కనగుడూరు, గుడిపాడు తదితర గ్రామలల్లో వెలసిన శివాలయంలలో భక్తులు శివపార్వతులను దర్శించు కున్నారు. కార్తిక సోమవారం మూడవ వార ము పురస్కరిం చుకొని దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను భారీ ఎత్తున నిర్వహించారు. అలాగే మండలంలోని భక్తులు పెండ్లిమర్రి మండలం లోని పొలతలకు, మైదుకూరు మండలంలోని భైరవకొనకు, చాపాడు మండలంలోని అల్లాడుపల్లె దేవలు, నంద్యాల మండలంలోని మహానంది, కర్నూలు జిల్లాలోని శ్రీశైలం తదితర శివాలయాలకు భక్తులు ఆదివారం ఉదయం నుంచి తరలి వెళ్లారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అన్ని దేవాలయాల్లో పెద్ద ఎత్తున మహిళలు కార్తీకదీపం వెలిగించి కాయ కర్పూరాలు చెల్లించారు.

## శివనామస్వరముతో మారు మోగిన శివాలయాలు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో విద్యానగర్లో ఉన్నటువంటి శ్రీ శివ రాజరాజేశ్వరి దేవస్థానం నందు శివనామస్వరనతో మారు మోగిన శివాలయం కార్తీక మూడవ సోమవారం సందర్భంగా ఈరోజు శివ స్వామి సుబ్బరాయుడు స్వామి సుబ్బయ్య స్వామి వారి ఆధ్వర్యంలో స్వామి వారి భక్తుల సహకారంతో అన్నపూర్ణాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు తెల్లవారుజాము నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు బత్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండే విధంగా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు

## గుండెపోటుతో అయ్యప్ప మాలధారణ వ్యక్తి మృతి



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లికి చెందిన వెంకటేష్ 35 అయ్యప్ప స్వామి మాలాధారణ అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లి కుర్నూతల బ్యాంకు బజారులో నివసిస్తున్న వెంకటేష్ 15 రోజులు క్రితం అయ్యప్ప స్వామి మాలాధారణ ధరించారు.ఈనెల రెండో తేదీన శనివారము అయ్యప్ప కొండకు బయలుదేరారు. అయితే అన్ని దేవస్థానాలు చూసుకొని సోమవారం శబరిమలై కొండకు ఎక్కే సమయంలో ఒక్కసారిగా గుండె నొప్పి వచ్చి కుప్పకూలిపోయినట్టు పక్కనే ఉన్న అయ్యప్ప స్వామి భక్తులు బంధువులకు తెలిపినట్లు వారు తెలిపారు. మృతుడు డ్రైవర్ గా పని చేస్తూ జీవన సాగించేవాడు.18 సంవత్సరాల క్రితం వివాహమైంది ముగ్గురుఆడపిల్లలుఉన్నారు. వీరిని డ్రైవర్ పని చేసుకుంటూ ముగ్గురిని చదివించు కుంటున్నారని బంధువులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబం లో భార్య పిల్లలు శోకసంద్రంలో మునిగిపోయారు. అయితే అయ్యప్ప కొండ శబరిమల నుంచి మృతదేహాన్ని ఇంటికి తెచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## మదనపల్లిలో యువకులపై బీరు బాటళ్లతో దాడి



ప్రత్యర్థుల దాడిలో గాయపడిన హర్షవర్ధన్, సుమన్

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి ఈశ్వరమ్మ కాలనీకి చెందిన ఇద్దరు యువకులపై ప్రత్యర్థులు బీరు బాటలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. మదనపల్లి ఈశ్వరమ్మ కాలనీకి చెందిన హర్షవర్ధన్ 20, సుమన్21స్థానికమార్పురివీధిలో మద్యం మత్తులో ఉండడాన్ని గుర్తించిన ప్రత్యర్థులు పలువురు కలిసి ఒక్కసారిగా ఇద్దరిపైన బీరు బాటిల్ల తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన బాధితులను స్థానికులు గుర్తించి టూ టౌన్ పోలీసులతో కలసి చికిత్స నిమిత్తం వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. టూ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కారు బైకు ఢీ, ఇద్దరికీ తీవ్ర గాయాలు

**తొండూరు క్రైమ్ మేజర్ న్యూస్** : తొండూరు మండలం మల్లెల ఘాట్‌లో సోమవారం కారు, బైక్ ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి వీరుపులివెందులకు చెందిన సిలార్ బి, షేక్ బాబాఫకృద్దిన్ తల్లీ కొడుకులకు కాళ్లు గాయాలు కావడంతో గాయపడిన వారిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కో ఆప్షన్ చంద్రమౌళి ఏరియా ఆసుపత్రికి చేరుకొని గాయపడిన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



గాయపడిన వారితో మాట్లాడుతున్న చైర్మన్ వరప్రసాద్

## మహిళా కోలాట గురువు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత యస్ పుల్లయ్యకి ఘన సన్మానం





**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత అయిన ఎస్. భజన పుల్లయ్య వారి శిష్యుడు కోలాట గురువు అయిన, ముండ్లపాటి ప్రసాద్ రావు మరియు మాజీ ఎంపిటిసి పాలకొలను బాలవెంకట్ రెడ్డి ,గ్రామ పెద్దలు కలిసి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ గ్రామాలలో జానపద సంస్కృతి మర్చిపోకుండా శ్రీరామ నామస్మరణలతో ఇలాంటి భజన కోలాటాలు గ్రామాలలో ఏర్పాటుచేసి మహిళలను అని రంగాలలో ముందు ఉండేటట్లు చూడాలని తెలిపారు. అనంతరం పెండ్లిమర్రి కోలాట సంఘ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాల వెంకటరెడ్డి వారి సతీమణి లక్ష్మీదేవి, మాజీ డీలర్ బిజీవేముల రోసి రెడ్డి , వెంకటయ్య, శ్రీనివాసులు, ఆంజనేయ స్వామి గ్రామ కమిటీ పెద్దలు అందరు పాల్గొన్నారు.